ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -192 పేజీలు - 8 వెల - 03/- సోమవారం 20 అక్టోబర్ 2025




# దావోస్ తరహాలో విశాఖ సదస్సు

## నవంబరు 14, 15 తేదీల్లో విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు

**విశాఖ సదస్సుపై సీఎం చంద్రబాబు కొత్త వ్యూహం...**

**కేవలం ఒప్పందాలకే కాకుండా, విధానాల రూపకల్పనపై చర్చించాలి**

**దావోస్ తరహాలో మేధోమథనానికి వేదికగా సదస్సు నిర్వహణ**

**గూగుల్ రాకతో విశాఖ 'హ్యాపెనింగ్ సిటీ'గా మారిందని వ్యాఖ్య**

**ఏపీ టూ ఏఐ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచన**

**సదస్సులో ఏపీ వనరులు, అవకాశాలపై ప్రత్యేక ప్రజంటేషన్**



అమరావతి **అక్టోబర్, 19,(రిపబ్లిక్ న్యూస్)**

విశాఖపట్నం వేదికగా నవంబరు 14, 15 తేదీల్లో జరగనున్న భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) భాగస్వామ్య సదస్సును సరికొత్త పంథాలో నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సదస్సు కేవలం పెట్టుబడుల ఒప్పందాల (ఎంఓయూ)కే పరిమితం కాకుండా, రాష్ట్ర పారిశ్రామిక భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసే విధానాల రూపకల్పనపై విస్తృత మేధోమథనానికి వేదిక కావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రపంచ ప్రఖ్యాత దావోస్ సదస్సు తరహాలో ఇక్కడ కూడా పెట్టుబడిదారులు, విధానకర్తల మధ్య ఫలవంతమైన చర్చలు మిగతా 2లో...



## వస్తువుల ధరలు తగ్గాయా

**విజయవాడ బీసెంట్ రోడ్ లో సీఎం చంద్రబాబు సర్ ప్రైజ్ విజిట్..**

**చిరు, వీధి వ్యాపారులతో నేరుగా ముఖాముఖి**

**జీఎస్టీ తగ్గింపు ప్రభావంపై ఆరా**

**వస్తువుల ధరలు తగ్గాయా అని వ్యాపారులకు ప్రశ్న**

**కొనుగోలుదారులతోనూ మాట్లాడిన ముఖ్యమంత్రి** 2లో.

# కేంద్ర సహకారంతోనే ఏపీకి గూగుల్

**ఆస్ట్రేలియాలో నారా లోకేశ్ పర్యటన 0సిడ్నీలో తెలుగు డయాస్పోరాతో సమావేశం**

**ఏపీకి గూగుల్ సిటీ రావడం వెనుక కేంద్రం సహకారం ఉందని వెల్లడి**

**పవన్‌తో కలిసి 15 ఏళ్లు రాష్ట్రాన్ని పాలించడమే లక్ష్యం అంటూ వ్యాఖ్యలుస**

**గూగుల్ ఎంత ముఖ్యమో.. ఎంఎస్ఎంఈలు కూడా అంతే ముఖ్యమని స్పష్టీకరణ**

అమరావతి **అక్టోబర్, 19,(రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రానికి 'గూగుల్ ఏఐ డేటా సెంటర్' రావడం వెనుక కేంద్ర ప్రభుత్వ సహకారం ఎంతో ఉందని, సాక్షాత్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జోక్యంతోనే ఇది సాధ్యమైందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. తాను గూగుల్ సంస్థను ఆంధ్రప్రదేశ్‌కు రావాలని కోరినప్పుడుమిగతా 2లో...



# ప్రజల మధ్య చిచ్చు పెడతారు జాగ్రత్త

**తెలుగు ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు...**

**'నయా నరకాసురుల'ను ప్రజలు ఓడించారంటూ పవన్ కీలక వ్యాఖ్యలు**

**ఓటమి అక్కసుతో కొందరు ప్రజల మధ్య చిచ్చు పెట్టే యత్నం చేస్తున్నారని ఆరోపణ**

**అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపు**



అమరావతి **అక్టోబర్, 19,(రిపబ్లిక్ న్యూస్)**
దీపావళి పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.మిగతా 2లో...



## నన్ను జైలుకు పంపాలన్నదే చంద్రబాబు లక్ష్యం

**నకిలీ మద్యం కేసులో ఏ విచారణకైనా సిద్ధమన్న జోగి రమేశ్**

**లై డిటెక్టర్ పరీక్షకు కూడా తాను సిద్ధమని ప్రభుత్వానికి సవాల్**

**తనను జైలుకు పంపడమే లక్ష్యంగా ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపణ**

**ఇదంతా చంద్రబాబు ఆడుతున్న దృష్టి మళ్లించే రాజకీయమంటూ విమర్శ** 2లో.



## రాజ్యాంగ సవరణపై అసెంబ్లీలో తీర్మానం

**'జూబ్లీ' ఎన్నికలపై బీజేపీ, బీఆర్ఎస్ చీలిక కుట్రలు** 2లో.

**వాటిని తెలంగాణ సమాజం తిప్పికొట్టాలి**

**రిజర్వేషన్లు రాకపోవడానికి ఆ రెండు పార్టీలే కారణం**

**చార్మినార్ వద్ద రాజీవ్‌గాంధీ సద్భావన**

**యాత్ర సంస్మరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**సల్మాన్ ఖుర్షీద్‌కు రాజీవ్ గాంధీ సద్భావన అవార్డు ప్రదానం**

# తప్పులకు తావివ్వొద్దు

## సర్వేయర్లు బాధ్యతగా ఉండి రైతులకు సాయం చేయాలి

### కొంతమంది దొరల కోసమే ధరణిని తెచ్చారని తీవ్ర ఆరోపణ

**ధరణిని రద్దు చేసి భూ భారతిని తీసుకొచ్చామని వెల్లడి**

**ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్న ముఖ్యమంత్రి**

**రాష్ట్రం అభివృద్ధి కావాలంటే రైతు రాజు కావాలి : సీఎం రేవంత్**

హైదరాబాద్**అక్టోబర్, 19,(రిపబ్లిక్ న్యూస్)**
గత బీఆర్ఎస్ ప్రభుత్వ పతనానికి ధరణి చట్టమే ప్రధాన కారణమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ ఒక్క చట్టం వల్లే బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో సర్వేయర్లకు లైసెన్సుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.
కొంతమంది దొరలు భూములపై పెత్తనం చెలాయించేందుకే



గత ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తమ పార్టీ గెలుపునకు చాలా కారణాలు ఉండవచ్చుని, కానీ బీఆర్ఎస్ ఓటమికి మాత్రం ధరణి మాత్రమే కారణమని ఆయన అన్నారు. తాము అధికారంలోకి వస్తే ధరణి నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామని గుర్తుచేశారు.మిగతా 2లో...

## కాంగ్రెస్ పాలనకు జూబ్లీహిల్స్ ఉపఎన్నికే రెఫరెండర్

**రాష్ట్రంలో బుల్డోజర్ పాలన సాగుతోందని కేటీఆర్ విమర్శ**

**కమీషన్ల కోసం కేబినెట్‌లోనే మంత్రులు గొడవపడుతున్నారని ఆరోపణ**

**బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్న కేటీఆర్**



హైదరాబాద్
జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరగబోయే ఉపఎన్నిక, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు, శాంతిభద్రతల పరిస్థితికి, విశ్వసనీయతకు ఒక ప్రజా తీర్పు (రెఫరెండం) వంటిదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఆదివారం నాడు తెలంగాణ భవన్‌లో ఇతర పార్టీల నుంచి పలువురు నేతలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.గత రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కీలక అభివృద్ధి ప్రాజెక్టులను నిలిపివేసి, ప్రజలపై బుల్డోజర్ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన '420 హామీలు' ఇచ్చి ప్రజలను వంచించిందని, వారి నాటకాలను తిప్పికొట్టాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.మిగతా 2లో...

# నమ్మకానికి మారుపేరు యాదవులు

**రాజకీయాల్లో సముచిత స్థానం కల్పిస్తాం**

**సదర్ సమ్మేళనంలో సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్ :**అక్టోబర్, 19,(రిపబ్లిక్ న్యూస్)**
యాదవులు నమ్మకానికి మారుపేరు అని, మాట ఇస్తే కట్టుబడి ఉంటారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నమ్మినవారి కోసం ఎంత కష్టమొచ్చినా, నష్టమొచ్చినా అండగా నిలుస్తారని తెలిపారు. యాదవుల సహకారంతోనే హైదరాబాద్ ప్రపంచ పెట్టుబడులకు ఆదర్శనగరంగా మారిందని, నగరంలో శాంతిభద్రతలను పరిరక్షిస్తున్నామని చెప్పారు. మిగతా 2లో...



# జెఇఇ మెయిన్ షెడ్యూల్ విడుదల..

హైదరాబాద్ :**అక్టోబర్, 19,(రిపబ్లిక్ న్యూస్)**
దేశంలో ప్రతిష్టాత్మక ఇంజనీరింగ్ విద్యాసంస్థల్లో ప్రవేశాలకు నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్(జెఇఇ) 2026 ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. జనవరి 21 నుంచి 30 మధ్య తేదీల్లో తొలి విడత జెఇఇ మెయిన్ (సెషన్ 1), ఏప్రిల్ 1 నుంచి 10వ తేదీల మధ్య సెషన్ -2 పరీక్షలు నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) వెల్లడించింది.జెఇఇ మెయిన్ పరీక్షలు కంప్యూటర్ ఆధారిత విధానంలో జరుగుతాయి. ఈసారి కూడా గతంలో మాదిరిగానే రెండు విడతల్లో జెఇఇ మెయిన్ నిర్వహించనున్నట్లు ఎన్‌టిఏ తెలిపింది.మిగతా 2లో...



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# కేంద్ర సహకారంతోనే ఏపీకి గూగుల్

(మొదటి పేజి తరువాయి)

కేంద్ర చట్టాల్లో కొన్ని సవరణలు అవసరమని వారు చెప్పారని గుర్తుచేశారు. ఆ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్ ద్వారా ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో మాట్లాడి ఆ చట్టాలను సవరించేలా చేశారని లోకేశ్ వివరించారు. ఈ కేంద్ర ప్రభుత్వ చొరవతోనే గూగుల్ లాంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థ ఏపీకి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు.

ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ ప్రాంగణంలోని బ్రూవర్స్ పెవిలియన్ నోబుల్ డైనింగ్ రూమ్‌లో ఏపీఎన్ఆర్‌టీ ఆధ్వర్యంలో జరిగిన ఆస్ట్రేలియా తెలుగు డయాస్పోరా సమావేశానికి మంత్రి లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక విషయాలను పంచుకున్నారు.

**కేంద్ర సహకారంతోనే రాష్ట్ర ప్రగతి**

కేవలం గూగుల్ మాత్రమే కాకుండా, కొప్పర్తి నోడ్, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్, ఎన్టీపీసీ గ్రీన్ ప్రాజెక్ట్, నక్కపల్లి ఫార్మాసిటీ వంటి అనేక కీలక ప్రాజెక్టులు కూడా కేంద్ర ప్రభుత్వ తోడ్పాటుతోనే రాష్ట్రంలో రూపుదిద్దుకుంటున్నాయని ఆయన తెలిపారు. ఆర్సెల్లర్ మిట్టల్ ప్రాజెక్ట్ విషయంలోనూ కేంద్రం ఇలాగే సహకరించిందని, ఒక్క జూమ్ కాల్ ద్వారా దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను అనకాపల్లికి తీసుకురాగలిగామని అన్నారు. తనకు గూగుల్ వంటి పెద్ద సంస్థలు ఎంత ముఖ్యమో, మధ్యతరహా, చిన్న తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) కూడా అంతే ముఖ్యమని లోకేశ్ స్పష్టం చేశారు.

**పవన్‌తో కలిసి 15 ఏళ్ల ప్రయాణం**

జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో తమ పొత్తు ఎంతో స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతోందని లోకేశ్ పేర్కొన్నారు. పొత్తుల్లో చిన్న చిన్న సమస్యలు సహజమే అయినా, రాబోయే 15 ఏళ్ల పాటు కలిసికట్టుగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాలన్నదే తమ ఉమ్మడి లక్ష్యమని పవన్ పదేపదే చెబుతున్నారని గుర్తుచేశారు. గత ఐదేళ్ల పాలనలో పీపీఏలు, ప్రాజెక్టులను రద్దు చేయడం వల్ల రాష్ట్రం, దేశం తీవ్రంగా నష్టపోయాయని, ఆ చేదు అనుభవం పునరావృతం కాకుండా చంద్రబాబు, పవన్ కల్యాణ్ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని నంబర్ 1 స్థానంలో నిలపడమే తమ ఏకైక అజెండా అని, తెలుగువారు మళ్లీ గర్వంగా తలెత్తుకునే రోజులు తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**ప్రవాసాంధ్రులే మన బ్రాండ్ అంబాసిడర్లు**

విదేశాల్లో స్థిరపడిన తెలుగువారంతా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని లోకేశ్ పిలుపునిచ్చారు. "మీరు మీ కంపెనీలలో రాష్ట్రం గురించి మాట్లాడితే, నా కన్నా మార్కెటింగ్ సులభంగా జరుగుతుంది. ఏదైనా కంపెనీ భారత్‌లో పెట్టుబడులు పెట్టాలనుకుంటే మా దృష్టికి తీసుకురండి, ఆ డీల్ పూర్తి చేసే బాధ్యత మేం తీసుకుంటాం" అని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని, ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంలో పాలుపంచుకోవాలని కోరారు. ప్రవాసాంధ్రుల పెట్టుబడులకు మద్దతుగా ఏపీఎన్ఆర్‌టీలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి, దానిని ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డుకు అనుసంధానం చేస్తామని హామీ ఇచ్చారు. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో ఉన్న తెలుగువారికి, ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులకు ఏపీఎన్ఆర్‌టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని లోకేశ్ తెలిపారు. అనంతరం ప్రవాసాంధ్రులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో సిడ్నీలోని భారత కాన్సులేట్ జనరల్ డాక్టర్ ఎస్. జానకీ రామన్, ఏపీఎన్ఆర్‌టీఎస్ ప్రెసిడెంట్ డాక్టర్ వేమూరి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# దావోస్ తరహాలో విశాఖ సదస్సు

(మొదటి పేజి తరువాయి)

జరగాలని స్పష్టం చేశారు. ఆదివారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఉన్నతాధికారులు, ఈడీబీ అధికారులతో కలిసి సదస్సు నిర్వహణపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "సానుకూల పారిశ్రామిక విధానాలు ఉన్నప్పుడే వాణిజ్యం, పరిశ్రమలు పెట్టుబడులతో ముందుకు వస్తాయి. అప్పుడే రాష్ట్రంలో సంపద సృష్టి సాధ్యమవుతుంది. విశాఖ సదస్సును కేవలం పెట్టుబడులు ఆకర్షించే కార్యక్రమంగా చూడవద్దు. ఇది విజ్ఞానాన్ని పంచుకునే, భవిష్యత్ ప్రణాళికలను చర్చించుకునే ఒక మేధోమథన వేదికగా నిలవాలి" అని అన్నారు. ప్లీనరీ, బ్రేక్‌అవుట్ సెషన్ల ద్వారా వివిధ రంగాలపై లోతైన చర్చలు జరిగితే పరిశ్రమలకు, ప్రభుత్వానికి, అంతిమంగా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**ఏపీ టూ ఏఐ నినాదంతో ముందుకు**

రాష్ట్రంలో ఇటీవల గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో డేటా ఏఐ హబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం శుభపరిణామమని చంద్రబాబు పేర్కొన్నారు. "గూగుల్ రాకతో విశాఖ నగరం ఒక హ్యాపెనింగ్ సిటీగా మారింది. ఈ స్ఫూర్తితో రాష్ట్రాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)కి చిరునామాగా మార్చాలి. 'వన్ ఫ్యామిలీ వన్ ఏఐ' తరహాలో 'ఏపీ టూ ఏఐ' నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి" అని అధికారులకు సూచించారు. ఈ సదస్సులో ఏఐ ఫర్ గుడ్, సెమీ కండక్టర్లు, అంతరిక్ష సాంకేతికత, డ్రోన్లు, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్, స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటి భవిష్యత్ తరహా అంశాలపై ప్రధానంగా దృష్టి సారించాలని ఆదేశించారు. వీటితో పాటు లాజిస్టిక్స్ రంగంలో రహదారులు, అంతర్గత జలరవాణా, కోల్డ్ స్టోరేజీలు, అగ్రిటెక్, రేర్ ఎర్త్ మినరల్స్, సర్క్యులర్ ఎకానమీ వంటి అంశాలను కూడా చర్చనీయాంశాలుగా చేర్చాలని స్పష్టం చేశారు. సదస్సుకు దేశ, విదేశీ పారిశ్రామికవేత్తలతో పాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాలు, ప్రముఖ విద్యాసంస్థల ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ సదస్సును ఒక అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంగా ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు.

సదస్సులో రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులు, పెట్టుబడి అవకాశాలను వివరిస్తూ ప్రత్యేక ప్రజంటేషన్ సిద్ధం చేయాలని, 21వ శతాబ్దం భారత్‌దే అనే స్ఫూర్తిని అది ప్రతిబింబించేలా ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు. సదస్సుకు హాజరయ్యే ప్రతినిధుల కోసం హోం స్టే వసతి కల్పించే అంశాన్ని కూడా పరిశీలించాలని సూచించడం గమనార్హం.

# నన్ను జైలుకు పంపాలన్నదే చంద్రబాబు లక్ష్యం

అమరావతి **అక్టోబర్, 19,(రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న నకిలీ మద్యం కేసులో తనపై వస్తున్న ఆరోపణలపై వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ తీవ్రస్థాయిలో స్పందించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్య అని, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ కేసులో తన పేరును ఇరికిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కేసులో తాను ఎలాంటి విచారణకైనా సిద్ధమని, అవసరమైతే లై డిటెక్టర్ పరీక్షకు కూడా వస్తానని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. తనను అన్యాయంగా జైలుకు పంపాలనే ఏకైక లక్ష్యంతోనే ఈ కుట్ర జరుగుతోందని మండిపడ్డారు.

మీడియాతో మాట్లాడిన జోగి రమేశ్, ప్రభుత్వంపై పలు సూటి ప్రశ్నలు సంధించారు. "నకిలీ మద్యం కేసులో నన్ను ఇరికించాలని చూస్తున్నారు. నేను ఏ విచారణకైనా సిద్ధంగా ఉన్నాను. మీరు చెప్పిన చోటికి లై డిటెక్టర్ పరీక్షకు కూడా వస్తాను. కానీ, ఈ కేసులో మీరు సమాధానం చెప్పాల్సిన ప్రశ్నలు చాలా ఉన్నాయి" అని అన్నారు. కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అద్దేపల్లి జనార్దన్‌ను ప్రభుత్వం రెడ్ కార్పెట్ వేసి పిలిపించి, అతనితో బలవంతంగా తన పేరు చెప్పించిందని ఆరోపించారు. అసలు పోలీస్ కస్టడీలో ఉన్న నిందితుడి వీడియో బయటకు ఎలా లీక్ అయిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జనార్దన్, జయచంద్రారెడ్డి స్నేహితులని స్వయంగా చంద్రబాబే గతంలో చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

మద్యం వ్యాపారంతో సంబంధం ఉన్న వ్యక్తికి టీడీపీ టికెట్ ఎలా ఇచ్చిందని జోగి రమేశ్ నిలదీశారు. "తంబళ్లపల్లె నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన జయచంద్రారెడ్డికి మద్యం వ్యాపారం ఉందని మీకు తెలియదా? తెలిసీ అతనికి టికెట్ ఎలా ఇచ్చారు? దీని వెనుక ఎలాంటి సూట్‌కేస్ ఒప్పందాలు జరిగాయి?" అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో నిజాయతీ ఉంటే చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మంచి నీటి కుళాయిల కంటే బెల్టు షాపులే ఎక్కువగా ఉన్నాయని, ప్రభుత్వ మద్యం పాలసీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని విమర్శించారు. ఈ కేసులో తనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి తాను ఎక్కడైనా ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నానని జోగి రమేశ్ స్పష్టం చేశారు. "నేను తిరుమల వెంకన్న లేదా బెజవాడ దుర్గమ్మ సన్నిధిలో ప్రమాణం చేస్తాను. అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటికి వచ్చి అయినా ప్రమాణం చేయడానికి సిద్ధం. నాపై బురద జల్లాలనే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారు. వ్యవస్థలను అడ్డం పెట్టుకుని దుర్మార్గమైన రాజకీయాలు చేయడం మానుకోవాలి" అని హితవు పలికారు. తనపై చేస్తున్న ఆరోపణలను నిరూపించలేకపోతే చంద్రబాబు, లోకేశ్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# రాజ్యాంగ సవరణపై అసెంబ్లీలో తీర్మానం

ధూల్‌పేట**అక్టోబర్, 19,(రిపబ్లిక్ న్యూస్)**

పద్దెనిమిది ఏండ్లకే ఓటు హక్కును కల్పించి దేశ అభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. అదే స్ఫూర్తితో 21 ఏండ్లకే శాసనసభ్యుడిగా పోటీ చేసే అవకాశం కల్పిస్తూ రాజ్యాంగ సవరణ తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. దానిపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామని అన్నారు. హైదరాబాద్‌లోని చార్మినార్ వద్ద రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర స్మారకోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేంద్ర మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షిద్‌కి "రాజీవ్ గాంధీ సద్భావన అవార్డు"ను ప్రదానం చేశారు.

అనంతరం సీఎం మాట్లాడుతూ దేశంలో గాంధీ అనే పదం భారతదేశానికి పర్యాయపదం అనీ, గాంధీ కుటుంబం దేశానికి స్ఫూర్తినిచ్చిందన్నారు. దేశ సమగ్రతను కాపాడేందుకు ఇందిరా గాంధీ ప్రాణాలర్పించారనీ, దేశం కోసం మూడు తరాలు ప్రాణాలర్పించిన చరిత్ర గాంధీ కుటుంబానిదన్నారు. దేశ సమగ్రతను కాపాడేందుకు ఆనాడు రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర చేశారనీ, ఆయన స్ఫూర్తిని కొనసాగించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. సల్మాన్ ఖుర్షీద్‌కి రాజీవ్ సద్భావన అవార్డ్ అందించడం అందరికీ గర్వకారణం అన్నారు.

రాజీవ్ స్ఫూర్తితో రాహుల్ గాంధీ దేశ సమగ్రత కోసం భారత్ జోడో యాత్ర చేశారని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ బీజేపీకి బీ టీమ్‌గా మారిందనీ, గత పార్లమెంట్ ఎన్నికల్లో ఈ రెండు పార్టీల మధ్య రహస్య ఒప్పందం జరిగిందన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో 21 శాతం బీఆర్ఎస్ ఓట్లు ఎవరికి చేరాయనీ, ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ అదే చేయాలని కుట్రలు చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ఓట్లు చీల్చాలని ఇప్పటి నుంచే కుట్ర చేస్తున్నారన్నారనీ, ఈ కుట్రలను తెలంగాణ సమాజం తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాకపోవడానికి కూడా ఆ రెండు పార్టీలే కారణమన్నారు. ఈ కుట్రలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణను అభివృద్ధివైపు నడిపిద్దామని అన్నారు.

**సెక్యులరిజానికి కట్టుబడ్డ కాంగ్రెస్ : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

మతసామరస్యానికి గాంధీ కుటుంబం, కాంగ్రెస్ పార్టీ అంకిత భావంతో పని చేసిందనీ, సెక్యులరిజానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. 35 ఏండ్లుగా నిరంజన్ నేతత్వంలో రాజీవ్ గాంధీ సద్భావన స్మారకోత్సవం నిర్వహించడం అభినందనీయం అన్నారు. కాంగ్రెస్ 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉందనీ, కొన్ని న్యాయపరమైన చిక్కులు ఎదురైనా అమలు చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పం అన్నారు.

ఈ రిజర్వేషన్ల ప్రక్రియను అడ్డుకుంటున్నదెవరో చైతన్యవంతమైన సభ్య సమాజం గుర్తించాలన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర స్మారోకోత్సవ సభలకు అనేక ఆటంకాలు ఎదురయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ప్రభుత్వ సలహాదారులు హర్కు వేణుగోపాల్ రావు, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మెన్ చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మదన్ మోహన్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మధ్య చిచ్చు పెడతారు జాగ్రత్త

ఈ సందర్భంగా ఆయన పరోక్షంగా రాజకీయ ప్రత్యర్థులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'నయా నరకాసురులను' ప్రజలు ప్రజాస్వామ్య యుద్ధంలో ఓడించారని, అయితే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

తెలుగు ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు! దీప కాంతులతో శోభాయమానంగా... సంప్రదాయబద్ధంగా నిర్వహించుకొనే పండుగ దీపావళి. తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు. మన భారతదేశంలో చేసుకొనే ప్రతీ పండుగకీ ఒక పరమార్థం ఉంది. మనకు జీవన శైలిని నేర్పుతుంది. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటాం. దీపావళి స్ఫూర్తితో నయా నరకాసురులను ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజలందరూ కలసి ఓడించారు. ఈ నరకాసురులు మారీచుల్లాంటివారు. రూపాలు మార్చుకొంటూ వస్తారు. తమను ఓడించారనే అక్కసుతో.. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, అశాంతి రేకెత్తించే కుట్రలకు దిగుతున్నారు. కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండి.. ఇలాంటి నయా నరకాసురులకు, వారి అనుచర గణానికి ఎప్పటికప్పుడు గుణపాఠం చెప్పాలి. ఆడపడుచులు సత్యభామ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి. ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దీపావళిని పర్యావరణహితంగా చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# వస్తువుల ధరలు తగ్గాయా

**విజయవాడ బీసెంట్ రోడ్ లో సీఎం చంద్రబాబు సర్ ప్రైజ్ విజిట్..**





ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయం క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎంతవరకు మేలు చేస్తోంది? ఈ ప్రయోజనాలు సామాన్యులకు అందుతున్నాయా? ఈ విషయాలను స్వయంగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా జనంలోకి వెళ్లారు. ఆదివారం ఆయన విజయవాడలోని అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటైన బీసెంట్ రోడ్‌ను సందర్శించి, అక్కడి వ్యాపారులు, కొనుగోలుదారులతో ముఖాముఖిగా సంభాషించారు.

నగర పర్యటనలో భాగంగా, ముఖ్యమంత్రి బీసెంట్ రోడ్‌లోని పలువురు చిరు వ్యాపారులు, వీధి వర్తకులు, జనరల్ స్టోర్ల యజమానులు, చెప్పుల దుకాణాల నిర్వాహకులతో మాట్లాడారు. జీఎస్టీని తగ్గించడం వల్ల వస్తువుల ధరలు వాస్తవంగా తగ్గాయా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ నిర్ణయంతో వ్యాపారాలు ఎలా సాగుతున్నాయి, ప్రజల నుంచి ఎలాంటి స్పందన వస్తోందనే వివరాలను వారి నుంచి సేకరించారు. అదే సమయంలో, షాపింగ్ కోసం బీసెంట్ రోడ్‌కు వచ్చిన కొందరు కొనుగోలుదారులను కూడా ముఖ్యమంత్రి పలకరించారు. ధరల తగ్గుదల వారికి ఏ మేరకు ప్రయోజనం చేకూరుస్తోందనే దానిపై వారి అభిప్రాయాలను కూడా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి నేరుగా తమ వద్దకు వచ్చి మాట్లాడటంతో వ్యాపారులు, స్థానికులు ఉబ్బితబ్బిబ్బయ్యారు.

## కాంగ్రెస్ పాలనకు జూబ్లీహిల్స్ ఉపఎన్నికే రెఫరెండర్

(మొదటి పేజి తరువాయి)

ఈ ఉపఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తే, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిగా రద్దు చేసేందుకు వారికి మరింత ధైర్యం వస్తుందని కేటీఆర్ హెచ్చరించారు. "కాంగ్రెస్‌ను ఓడిస్తేనే, కనీసం కొన్ని హామీలైనా నెరవేర్చాలనే ఒత్తిడి వారిపై ఉంటుంది" అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో బుల్డోజర్ పాలన, పరిపాలనా గందరగోళం నెలకొన్నాయని కేటీఆర్ ఆరోపించారు. కేవలం ప్రచార ఆర్భాటాలు తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ప్రజా ప్రయోజన కార్యక్రమాన్ని కూడా అమలు చేయలేదని విమర్శించారు. "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి హైదరాబాద్ పురోగతి, తెలంగాణ సమగ్రాభివృద్ధి పూర్తిగా నిలిచిపోయాయి" అని ఆయన పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను దారుణంగా మోసం చేసిందని కేటీఆర్ ఆరోపించారు. సరైన రాజ్యాంగబద్ధమైన కసరత్తు లేకుండా చేసిన ప్రకటనలు కోర్టుల్లో నిలబడలేకపోయాయని అన్నారు. బీసీల సాధికారతపై కాంగ్రెస్, బీజేపీలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదింపజేయాలని ఆయన సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు జాతీయ పార్టీలు చేసే ఎలాంటి నిజాయతీ ప్రయత్నానికైనా రాజ్యసభలో బీఆర్ఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. కేబినెట్‌లోని మంత్రులు కమీషన్ల కోసం, అంతర్గత ఆధిపత్యం కోసం పోరాడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. "మేడారం జాతర పనుల నుంచి టెండర్ల కేటాయింపుల వరకు ప్రతి విషయంలో మంత్రులు వ్యక్తిగత లాభం కోసమే గొడవ పడుతున్నారు. కేబినెట్‌లోనే మంత్రులు ఇలా కమీషన్ల కోసం కొట్టుకుంటుంటే, ఇక రాష్ట్రాన్ని ఎవరు పాలిస్తారు?" అని ఆయన ప్రశ్నించారు. ఎయిర్‌పోర్ట్ మెట్రో ఎక్స్‌ప్రెస్, మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తూ ముఖ్యమంత్రి హైదరాబాద్ భవిష్యత్తుపై నీళ్లు చల్లారని ఆయన విమర్శించారు. ప్రజా రవాణాను పక్కనపెట్టి, కాంగ్రెస్ నేతల భూముల విలువ పెంచడానికే ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారని ఆరోపించారు.

## నమ్మకానికి మారుపేరు యాదవులు

(మొదటి పేజి తరువాయి)

దీపావళి పండుగను పురస్కరించుకుని ఆదివారం ఎన్టీఆర్ స్టేడియంలో శ్రీకృష్ణ సదర్ సమ్మేళన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదర్ ఉత్సవాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటులో, అభివృద్ధిలో యాదవుల పాత్ర ఎంతో ఉందన్నారు. రాష్ట్రం ఏర్పడిన పదేళ్లలో సదర్‌ను పట్టించుకోలేదని, తమ ప్రభుత్వం వచ్చాక సదర్ ఉత్సవాన్ని రాష్ట్ర ఉత్సవంగా ప్రకటించి నిధులు అందిస్తున్నామని చెప్పారు. వైఎంసీఏలో 1985లో ప్రారంభమైన సదర్ నుంచి ఇప్పటివరకు తాను ఉత్సవంలో పాల్గొంటున్నానని, యాదవోంకా ఖదర్.. హైదరాబాద్ సదర్ అని అన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధిలో యాదవుల సహకారం ఎంతో అవసరమని, సంక్షేమం, రాజకీయ రంగంలో వారికి సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. ఏ సమస్య ఉన్నా.. ప్రభుత్వం వద్దకు రావాలని, అన్ని సమస్యలను పరిష్కరించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు.

## తప్పులకు తావివ్వొద్దు

(మొదటి పేజి తరువాయి)

ఆ మాట ప్రకారమే, అధికారం చేపట్టిన వెంటనే ధరణిని రద్దు చేసి 'భూ భారతి' అనే కొత్త విధానాన్ని అమలులోకి తెచ్చామని ఆయన వివరించారు. ఉద్యోగ నియామకాల విషయంలోనూ గత ప్రభుత్వంపై సీఎం విమర్శలు గుప్పించారు. వారి హయాంలో టీజీపీఎస్సీ ఓ పునరావాస కేంద్రంగా మారిందని, ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో లీక్ అయ్యేవని ఆరోపించారు. కానీ తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. కొందరు కావాలనే కోర్టుల్లో కేసులు వేసి నియామక ప్రక్రియను అడ్డుకుంటున్నారని, అయినప్పటికీ న్యాయపోరాటం చేసి అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. త్వరలోనే గ్రూప్-3, గ్రూప్-4 నియామకాలు కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా, లైసెన్సులు పొందిన కొత్త సర్వేయర్లను సీఎం అభినందించారు. చరిత్రలో భూమి కోసమే ఎన్నో యుద్ధాలు జరిగాయని, సర్వేలో చిన్న తప్పు జరిగినా ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. సర్వేయర్లందరూ బాధ్యతాయుతంగా పనిచేసి, రైతులకు అండగా నిలవాలని ఆయన సూచించారు.

## జెఇఇ మెయిన్ షెడ్యూల్ విడుదల..

(మొదటి పేజి తరువాయి)

జెఇఇ మెయిన్ సెషన్ -1 పరీక్షకు ఈ నెల నుంచే ఆన్‌లైన్ దరఖాస్తులు వెబ్‌సైట్‌లో అందుబాటులోకి వస్తాయని పేర్కొంది. సెషన్ -2 పరీక్షకు జనవరి ఆఖరి వారం నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. దేశ వ్యాప్తంగా జరిగే ఈ పరీక్షకు భారీ సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యేలా పరీక్ష నిర్వహించే సిటీల సంఖ్యను పెంచేందుకు కృషిచేస్తున్నామని.. దివ్యాంగ అభ్యర్థుల అవసరాలను తీర్చడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు పేర్కొంది.

## మోదీ, చంద్రబాబు, లోకేష్ చిత్ర పటాలకు పాలాభిషేకం



**అక్టోబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):** విజలాపురం గ్రామం నందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం జీఎస్టీ పై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువ నేత డైనమిక్ లీడర్ ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగినది. ఈ సమావేశానికి విచ్చేసిన రామకుప్పం మండలం ఎంపీపీ, వైస్ ఎంపీపీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం జి కుమార్ విజలాపురం యూనిటీ ఇంచార్జ్ రామ్మూర్తి విజలాపురం పెద్ద చెరువు చైర్మన్ ఏ శ్రీనివాసులు రెడ్డి, విద్యావేత్త ప్రొఫెసర్ శివప్రసాద్, ఎక్స్ ఎంపిటిసి వేణుగోపాల్ గౌడ్ రవి, బీసీ సెల్ అధ్యక్షులు జయ శీలం, నారాయణ దాసు కళాకారుల మండల ఇంచార్జ్ చక్రవర్తి బూత్ ఇంచార్జ్ జనార్దన్ రెడ్డి, కో యూనిట్ ఇంచార్జ్ నాగరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మురళి, పార్టీ నాయకులు విశ్వనాథ్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, నారాయణ ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసన్నకుమార్, సుబ్రహ్మణ్యం, రమేష్, రామచంద్ర హాజరైయ్యారు.

# ముదిరాజ్ లు ఉన్నత చదువుల్లో రాణించాలి

### అర్హతను బట్టి అన్ని ఎన్నికలలో పోటీ చేయాలి -కోరుట్ల ముదిరాజ్ మహాసభ సమావేశంలో నేతల స్పష్టీకరణ

**కోరుట్ల టౌన్, అక్టోబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 19 : ముదిరాజ్ లు ఉన్నత చదువుల్లో రాణించాలని, అర్హతను బట్టి అన్ని ఎన్నికలలో పోటీ చేయాలని ముదిరాజ్ మహాసభ నాయకులు పిలుపునిచ్చారు. మెట్పల్లి పట్టణంలోని బస్టాండ్ తిరుమల హాస్పిటల్ ప్రాంగణంలో ఆదివారం కోరుట్ల నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ నూతన కార్యవర్గం జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ నేతృత్వంలో ఏర్పాటు చేశారు. కోరుట్ల నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఆనంద్ బాబు, నియోజకవర్గ న్యాయ సలహాదారు గౌరవాధ్యక్షులు, సీనియర్ న్యాయవాది వెలుముల రాంబాబు నిర్వహణలో కోరుట్ల ముదిరాజ్ మహాసభ నూతన అధ్యక్షులు చొప్పరి అంజయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కోరుట్ల ముదిరాజ్ మహాసభ నియోజకవర్గస్థాయి ముదిరాజ్ నాయకులకు ఏర్పడిన తర్వాత మొట్ట మొదటి సమావేశంలో నూతనంగా ఏర్పడ్డ కమిటీ సభ్యులందరికీ డాక్టర్ సత్యనారాయణ నేతృత్వంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ నాయకులు మాట్లాడుతూ ముదిరాజులందరూ ఉన్నత స్థాయి ఉద్యోగం సాధించేందుకు కష్టపడి చదువుకోవాలని ఎవరైనా చదువు కోని పరిస్థితి ఉన్నవారికి ఆర్థిక స్తోమత ఉన్న స్థానిక ముదిరాజులు సహాయం చేయాలని సూచించారు. ముదిరాజ్ జనాభా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా



ఉన్నప్పటికీ వెనకబాటు తనం ప్రశ్నించే తత్వం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులుగా ఉన్న ముదిరాజ్ నాయకులు మన కులవృత్తి అయిన పూలు పండ్లు వ్యాపారంలో కొనసాగడానికి మొహమాట పడకుండా మన కులవృత్తి మనమే చేసుకోవాలనుకుని దృఢవిశ్వాసంతో నమ్ముకుని పూలు, పండ్ల వ్యాపారాలు కొనసాగించుకోవాలని సూచించారు. ముదిరాజ్ యువత చదువుతోపాటు రాష్ట్ర రాజకీయాలలో మనం ఏంటి మనం ఎక్కడ ఉన్నాం ఇలా ఎదగాలి అని అంశాలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎలక్షన్లలో ప్రతి గ్రామము, పట్టణం, మండలం నుండి సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి, కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్ ఎమ్మెల్యే వరకు అన్ని పదవుల్లో అర్హతను బట్టి పోటీ చేసి మన ముదిరాజులు సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో ఒకే ఎన్నికకు ముదిరాజులు ఇద్దరు ఎట్టి పరిస్థితుల్లో పోటీ పడకూడదని కూర్చుండి మాట్లాడుకుని ఎవరు అర్హులు వారికి అవకాశం ఇచ్చి మిగతావారు మరో అవకాశం దిశగా ప్రయత్నించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు ఉరుమడ్ల శ్రీనివాస్, తోకల సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ జంగిటి శ్రీధర్, ఉపాధ్యక్షులు తుపాకుల భాజన్న, జక్కం బాపు, చిట్యాల లక్ష్మణ్, చేగుంట శ్రీనివాస్, కార్యదర్శులు యామ గణేష్, మారంపల్లి శంకర్, పిట్టల రాజం ఇతర ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

# గిరి పల్లెల్లో ఘనంగా గుస్సాడీ దండారి వేడుకలు.

### చిన్నారులతో ఆటపాటలు - మొక్కుబడులు చెల్లించుకుంటున్న ఆడపడుచు .



**సిరికొండ 19 అక్టోబర్ ( ప్రజా రిపబ్లిక్ న్యూస్):** ఆదివాసీల గుస్సాడీ దండారి అనేది తెలంగాణలోని అదిలాబాద్ జిల్లాలో, ముఖ్యంగా గోండు తెగలు, దీపావళి సమయంలో జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ. ఈ పండుగలో దైవారాధన, నృత్యాలు, సంప్రదాయ పాటలు, వేడుకలు ఈ పండుగలో భాగంగా ఉంటాయి. ఇది ఆదివాసుల సంస్కృతి, సాంప్రదాయాలను, జీవనశైలిని ప్రతిబింబిస్తుంది.

**గుస్సాడీ దండారి ప్రాముఖ్యత :**

సాంస్కృతిక వారసత్వం : దండారి పండుగ ఆదివాసీల సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షిస్తుంది. తరతరాలుగా వస్తున్న ఆదివాసుల సంప్రదాయాలను, ఆచారాలను,



కొనసాగించడానికి గుస్సాడి దండోరా ఒక వేదికగా చేసుకుంటారు.

**ఆధ్యాత్మికత :** ఈ పండుగలో వారు తమ ఆరాధ్య దేవత అయినా " ఏత్మాసార్ పేన్ "ను ఆదివాసీలు మహిళలు భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. సంఘీభావం : ఇది ఆదివాసీ సమాజంలో ఐక్యతను, సంఘీభావాన్ని పెంపొందించే ఒక ముఖ్యమైన పండుగగా ఆదివాసీలు జరుపుకుంటారు. వ్యవసాయ సంస్కృతి : పంటల కోతలు పూర్తయ్యే సమయంలో ఈ పండుగ వస్తుంది, కాబట్టి ఇది వ్యవసాయ సంస్కృతికి, పంటల దిగుబడికి సంబంధించినది.

**దండారి ఉత్సవాలు**

దీపావళి పండుగ సందర్భంగా ఈ ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఈ పండుగలో భాగంగా గుస్సాడీ నృత్యం చేస్తారు, ఇందులో ఆదివాసీలు ప్రత్యేకమైన దుస్తులు ధరించి, సాంప్రదాయ వాయిద్యాలు వాయిస్తారు. పండుగ "ఏత్మాసార్ పేన్" ఆరాధనతో ప్రారంభమవుతుంది. ఇది "కొలబొడి పండుగ"తో ముగుస్తుంది.





దండారి ఉత్సవాలలో వివిధ రకాల సాంప్రదాయ నృత్యాలు ఉంటాయి, వీటిలో గుస్సాడీ ముఖ్యమైనది. డోలు, డప్పు, తుడుం వంటి సాంప్రదాయ వాయిద్యాలు ఉపయోగిస్తారు. దండారికి సంబంధించిన అలంకరణ సామగ్రికి, వాయిద్యాలకు పూజలు చేస్తారు. గ్రామాల్లో పెద్దఎత్తున వేడుకలు నిర్వహిస్తారు.





## బషీరాబాద్ లో ఘనంగా ఆర్ఎస్ఎస్ పథ సంచాలన్

**బషీరాబాద్ అక్టోబర్ 19( ప్రజా రిపబ్లిక్)** ఆర్ఎస్ఎస్(రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్) స్థాపించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బషీరాబాద్ మండల కేంద్రంలో ఆర్ఎస్ఎస్ పథ సంచాలన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు మండల కేంద్రంలోని ద వోలార్ ఒకాస్ పాఠశాల నుండి ప్రారంభించి ప్రధాన వీధుల గుండా పథ సంచాలన్ నిర్వహించారు. స్థానిక ప్రజలు పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ వల్ల ఆధ్యాత్మిక చింతన, సేవాభావం దేశభక్తి, హిందూ ధర్మం పునరుద్ధరణ ఏర్పడుతుందని తెలిపారు.



## వైయస్సార్ పార్టీ మండల గ్రామస్థాయి కమిటీ

**శాంతిపురం రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 19**



కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం దండి కుప్పం పంచాయితీ వైఎస్ఆర్సిపి పార్టీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన చంద్రశేఖర్ రెడ్డి గారికి పార్టీ తరపున శు భాకాంక్షలుతెలియజేస్తున్న, గ్రామముల కమిటీ నెంబర్ గా ముందుకు యూత్ భారీ సంఖ్యలో హాజరుకాతున్నారు కావున వైయస్సార్ పార్టీ నాయకులు మరియు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైయస్సార్ పార్టీ చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులుగా కోదండ రెడ్డి గారు మరియుశాంతిపురం మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి మరియు చక్రపాణి రెడ్డి వైయస్సార్ పార్టీ నాయకులు కృష్ణమూర్తి గారుగ్రామాల్లో వైఎస్ఆర్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగినది

### చీకట్లు చీల్చి వెలుగులు విరజిమ్మే వేడుక

# దీపావళి పండుగ

**రాయికల్ పట్టణం,అక్టోబర్ 19, ( రిపబ్లిక్ న్యూస్)**

చీకట్లను చీల్చి వెలుగులు మిరజిమ్మే వేడుకే దీపావళి పండుగని రాయికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ అన్నారు. సోమవారం దీపావళి పండుగ సందర్భంగా దీపావళి ప్రాశస్త్యాన్ని ఆయన వివరించారు. ఎటుచూసినా దీపాల సొబగులతో అంబరాన్నంటే సంబరాలతో హైందవులు దీపావళి పండుగను జరుపుకుంటారని తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా హిందువులంతా ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకొనేది దీపావళి వేడుకలు అని చెరుకు మహేశ్వర శర్మ తెలిపారు ఆశ్వీయుజ త్రయోదశి, చతుర్దశి, అమావాస్య,, ఈ మూడు రోజులకు అత్యంత ప్రాధాన్యం ఉందని తెలిపారు సనాతన ధర్మంలో ఆశ్వీయుజ మాస కృష్ణపక్ష త్రయోదశి ధన త్రయోదశి, నరకచతుర్దశి, అమావాస్య ఈ మూడు రోజుల్లో సాయంకాల సమయాన దీపాలను ఇంటి వద్ద, ఆలయాల వద్ద, గోశాల వద్ద వెలిగించడం లక్ష్మీప్రదమని అన్నారు. భాద్రపదమానం లో మొదలయ్యే పితృదేవతారాధనకు ఈ దీపావళితో దీపాల ద్వారా వీడ్కోలు పలకడం జరుగుతుందని చెప్పారు. నరక చతుర్దశి రోజు సూర్యుడు తుల రాశిలో, చంద్రుడు కూడా చిత్త స్వాతి నక్షత్రం తులారాశి లో ఈవిధంగా రవిచంద్రులిద్దరూ తుల రాశిలోనే ఉండటం జ్యోతిషశాస్త్రం ప్రకారం అత్యంత విశేషమైనదని పేర్కొన్నారు.. దీపావళి రోజు తెల్లవారు జామున తలస్నానం ఆచరించిన వారికి ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలుగుతాయని జ్యోతిష శాస్త్రం చెబుతోంది తులారాశిలో సూర్యుడు సంచరించే సమయంలో నదుల్లోని నీటిలో శక్తి దాగి ఉంటుందనీ.. ఆ నదీ ప్రవాహంలో గానీ, సముద్రంలో గానీ తలస్నానమాచరించిన వారికి ఆరోగ్యం సిద్ధిస్తుందని ఆయుర్వేద వైద్యం పేర్కొంటోంది. అందువల్ల నరక చతుర్దశి /దీపావళి రోజున తల స్నానమాచరించడం సనాతనంగా వస్తున్న ధర్మం. కొత్తగా పెళ్లి చేసుకున్న వారు తమతమ అత్త మామల ఇళ్ళకు వెళ్ళి హారతులు తీసుకుని భోగి స్నానాలు చేయడం పూర్వం నుంచీ వస్తున్న ఆచారమని



మహేశ్వర శర్మ వివరించారు. మానవులనుచీకటి నుంచి వెలుగు వైపు.. నడిపించేదే దీపావళి అని తెలిపారు. చీకటి అజ్ఞానానికి, నిరాశకు ప్రతీకని కాంతి.. ఆనందానికి సూచికని దీపం ఐశ్వర్యమని పేర్కొన్నారు అంధకారం దారిద్ర్యం అజ్ఞానము అనే చీకట్ల నుంచి విజ్ఞానము ఐశ్వర్యం అనే వెలుగులోకి పయనింపజేయడమే దీపావళి పండుగఉద్దేశమని చెరుకు మహేశ్వర శర్మ వివరించారు. దీపం ఉన్న చోట జ్ఞాన సంపద ఉన్నదని.. దీపం సాక్షాత్తు లక్ష్మీదేవి అని మన శాస్త్రాలు చెబుతున్నాయి. దీపం జ్ఞానానికి, త్రిమూర్తులకు ప్రతీక. అందుకే సనాతన ధర్మంలో ప్రతీ శుభకార్యంలో దీపాన్ని వెలిగిస్తారు. పురాణాల ప్రకారం.. దీపావళి పండుగ తో నరకాసుర సంహార గాథ, బలి చక్రవర్తి రాజ్య దానం,



విక్రమార్కుని పట్టాభిషేకం ముడిపడి ఉన్నాయి. ఆశ్వీయుజ చతుర్దశి రోజు నరకాసురుడిని శ్రీకృష్ణుడు సత్యభామా సమేతుడై సంహరించడం వల్ల దీపావళి ఏర్పడిందని. పురాణాలు చెబుతున్నాయి. బలి చక్రవర్తి మహా విష్ణువుకు రాజ్యదానం చేసింది ఈ సమయంలోనే, అలాగే, విక్రమార్కుడికి పట్టాభిషేకం జరిగిన సమయం కూడా ఇదేనని పురాణాలు పేర్కొంటున్నాయని ఆయన వివరించారు.

శాస్త్ర ప్రకారంగా చూస్తే.. దీపావళి ఐదు రోజుల పండుగ. ఆశ్వయుజ కృష్ణ త్రయోదశి)ధన త్రయోదశి మొదటి రోజు, నరకాసురుడి సంహారం జరిగిన నరక చతుర్దశి రెండో రోజు: ఆశ్వీయుజ అమావాస్య దీపావళి మూడోరోజు. బలి చక్రవర్తి పాతాళంలోకి ప్రవేశించిన రోజు బలి పాడ్యమి నాలుగో రోజు. అలాగే, కార్తీక శుక్ల ద్వితీయ /యమ ద్వితీయ ఈరోజు యమ ధర్మరాజుని ప్రార్థిస్తారు. భగినీ హస్త విదియ రామాయణం ప్రకారం.. రామ భరతుని యొక్క సమాగమం దీపావళి తో ముడిపడి ఉంది. రావణ సంహారం అనంతరం రాముడు అయోధ్యకు చేరి భరతుడిని కలిసింది దీపావళి రోజే అని రామాయణం పేర్కొంటుదని ఆయన తెలిపారు. దీన్ని ఉత్తరాదిలో భరత్ మిలాప్ వేడుకగా జరుపుకొంటారని అన్నారు. అభ్యంగన స్నానం, దీపారాధన, ఇంటి ఇలవేల్పు పూజ, లక్ష్మీపూజ దీపావళి రోజు సాయంత్రం పూట లక్ష్మి ఆరాధన చేస్తారని అన్నారు. సనాతన ధర్మంలో దీపావళి అమావాస్య రోజంటే... రామాయణంలో రాముడు అయోధ్యకు వచ్చిన రోజు, పాల కడలి నుంచి లక్ష్మీదేవి ఉద్భవించిన రోజు. మహాభారతంలోనరకాసురుడిని వధించిన రోజు. పాండవులు అజ్ఞాతవాసం ముగించుకొని రాజ్యానికి తిరిగి వచ్చిన రోజని వివరించారు. విశ్వావసు నామ సంవత్సరంలో వచ్చు ఈ దీపావళి పండుగ మనందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని చెరుకు మహేశ్వర శర్మ ఆకాంక్షించారు.

### కోరుట్లలో మొక్కజొన్న

# కొనుగోలు కేంద్రం ప్రారంభం

### దళారులకు అమ్మి మోసపోవద్దు

### ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు మొక్కజొన్న విక్రయించాలి

### జువ్వాడి నర్సింగరావు, పన్నాల అంజిరెడ్డి

**కోరుట్ల టౌన్, అక్టోబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)**



కోరుట్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల ఆదేశాల మేరకు ఆదివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డితో కలిసి ఆదివారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు మొక్కజొన్నను తక్కువ ధరలకు దళారులకు అమ్మి మోసపోకూడదనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కావున రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొంది లాభాలు ఆర్జించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొల్లె నర్సయ్య, దోడ బాపు రెడ్డి, అబ్దుల్ వాషిద్, పడాల కవిత, లచ్చయ్య, శ్రీరాముల అమరేందర్, నాయకులు శంకర్ గౌడ్, అన్నం అనిల్, ఏనుగు రకేష్, జనార్దన్, గణేష్, అశోక్, తోట గంగాధర్, నగునూరి గంగాధర్, ఎండీ అదీబ్, తొట్ల మహేష్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
సోమవారం 20 అక్టోబర్ 2025

# అనంతలో సందడి చేసిన మీనాక్షి చౌదరి





**అనంతపురం ప్రతినిధి, అక్టోబరు19,(రిపబ్లిక్ న్యూస్):** మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ తన కొత్త మారుతీ సుజుకి అరెనా షోరూమ్ అనంతపురం ఎన్ హెచ్ 44 వద్ద శిల్పరామం సమీపంలో ఘనంగా ప్రారంభించారు. నివ్యా ఆటోమొబైల్స్ వారు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ ప్రారంభ కార్యక్రమానికి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ ముఖ్యఅతిథిగా, ప్రముఖ నటి మీనాక్షి చౌదరి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకలో భాగంగా, మారుతీ సుజుకి తాజా మిడ్- ఎస్ యు వి "విక్టోరిస్" ను కూడా ఆవిష్కరించారు. విక్టోరిస్ కారు స్ట్రాంగ్ హైబ్రిడ్, మైల్డ్ హైబ్రిడ్, సి ఎన్ జి , ఆల్‌గ్రిప్ (4 డబ్ల్యూ డి) వేరియంట్లలో అందుబాటులో ఉందని , దీని ధరలు రూ. 10.49 లక్షల నుండి ప్రారంభమవుతాయనీ (ఎక్స్-షోరూమ్). నివ్యా ఆటోమొబైల్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమల్లు ప్రసాద్ రెడ్డి , మల్లు నివేదితా రెడ్డి తెలిపారు. అనంతపుర ప్రజలకు అత్యాధునిక మారుతీ సుజుకి అరెనా అనుభవాన్ని అందిస్తున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు.కొత్త అరెనా షోరూమ్‌లో సేల్స్, సర్వీస్, విడిభాగాలు, అన్నీ ఒకేచోట లభిస్తాయి. కుటుంబంతో కలిసి సౌకర్యవంతంగా వాహన ఎంపిక, సేవలు పొందేలా ఈ సౌకర్యం ప్రత్యేకంగా రూపొందించినట్లు చెప్పారు.ఈ ప్రారంభంతో, నివ్యా ఆటోమొబైల్స్ రాయలసీమ ప్రజలకు కొత్త స్థాయిలో విశ్వాసం, నాణ్యత, మారుతీ సుజుకి బ్రాండ్ అనుభవాన్ని అందించడానికి సంకల్పించిందని వారు వివరించారు.





# ముదిరాజులు ఉన్నత చదువుల్లో రాణించాలి

**సర్పంచ్ కౌన్సిలర్ నుండి ఎమ్మెల్యే వరకు ప్రతి ఎలక్షన్ లో అర్హతను బట్టి పోటీ లో ఉండాలి**

**అన్ని విషయాలలో ముదిరాజులు పరస్పరం సహకరించుకొని కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలి - కోరుట్ల ముదిరాజ్ మహాసభ సమావేశంలో నేతల స్పష్టీకరణ**







**కోరుట్ల, అక్టోబర్ 19, రిపబ్లిక్ న్యూస్:-** కోరుట్ల నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ నూతన కార్యవర్గం మెట్పల్లి పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల తిరుమల హాస్పిటల్ ప్రాంగణంలో జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ నేతృత్వంలో ఏర్పాటు చేశారు. కోరుట్ల నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఆనంద్ బాబు నియోజకవర్గ న్యాయ సలహాదారు గౌరవాధ్యక్షులు సీనియర్ న్యాయవాది వెలుముల రాంబాబు నిర్వహణలో కోరుట్ల ముదిరాజ్ మహాసభ నూతన అధ్యక్షులు చొప్పరి అంజయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కోరుట్ల ముదిరాజ్ మహాసభ నియోజకవర్గస్థాయి ముదిరాజ్ నాయకులకు ఏర్పడిన తర్వాత మొట్ట మొదటి సమావేశంలో నూతనంగా ఏర్పడ్డ కమిటీ సభ్యులందరికీ డాక్టర్ సత్యనారాయణ నేతృత్వంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ నాయకులు మాట్లాడుతూ ముదిరాజులందరూ ఉన్నత స్థాయి ఉద్యోగం సాధించేందుకు కష్టపడి చదువుకోవాలని ఎవరైనా చదువు కోని పరిస్థితి ఉన్నవారికి ఆర్థిక స్తోమత ఉన్న స్థానిక ముదిరాజులు సహాయం చేయాలని సూచించారు. ముదిరాజ్ జనాభా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్నప్పటికీ వెనకబాటు తనం ప్రశ్నించే తత్వం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులుగా ఉన్న ముదిరాజ్ నాయకులు మన కులవృత్తి అయిన పూలు పండ్ల వ్యాపారంలో కొనసాగడానికి మొహమాట పడకుండా మన కులవృత్తి మనమే చేసుకోవాలనుకుని దృడవిశ్వాసంతో నమ్ముకుని పూలు, పండ్ల వ్యాపారాలు కొనసాగించుకోవాలని సూచించారు. ముదిరాజ్ యువత చదువుతోపాటు రాష్ట్ర రాజకీయాలలో మనం ఏంటి మనం ఎక్కడ ఉన్నాం ఇలా ఎదగాలి అని అంశాలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎలక్షన్లలో ప్రతి గ్రామము, పట్టణం, మండలం నుండి సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి, కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్ ఎమ్మెల్యే వరకు అన్ని పదవుల్లో అర్హతను బట్టి పోటీ చేసి మన ముదిరాజులు సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో ఒకే ఎన్నికకు ముదిరాజులు ఇద్దరు ఎట్టి పరిస్థితుల్లో పోటీ పడకూడదని కూర్చుండి మాట్లాడుకుని ఎవరు అర్హులు వారికి అవకాశం ఇచ్చి మిగతావారు మరో అవకాశం దిశగా ప్రయత్నించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు ఉరుమడ్ల శ్రీనివాస్ తోకల సత్యనారాయణ ఆర్గనైజింగ్ సెక్రటరీ జంగిటి శ్రీధర్ ఉపాధ్యక్షులు తుపాకుల భజన జక్కం బాపు చిట్యాల లక్ష్మణ్ చేగుంట శ్రీనివాస్ కార్యదర్శులు యామ గణేష్ మారంపల్లి శంకర్ పిట్టల రాజం ఇతర ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

# కాలర్ పట్టుకుని నిలదీయండి

**కార్యకర్తలకు, నాయకులకు పరిటాల సునీత సూచన**

**సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**595 మందికి రూ.5.50 కోట్లు అందజేశామన్న సునీత**

**చేతనైతే నిరూపించు ప్రకాష్ రెడ్డి .. లేకపోతే మూల్యం చెల్లించుకుంటావ్**



**అనంతపురం రాప్తాడు, అక్టోబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):** వైసీపీ నాయకులు ఇష్టమొచ్చినట్టు అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఇలాంటి వారిని కాలర్ పట్టుకుని నిలదీయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత టీడీపీ నాయకులకు సూచించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో మొత్తం 64 మంది లబ్ధిదారులకు గాను రూ. 31 లక్షల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల నుంచి సుమారు 870 మంది లబ్ధిదారులు సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారని.. వీరిలో 595మందికి 16 విడతల్లో రూ. 5.50 కోట్లు మంజూరైందన్నారు. ఇందులో రాప్తాడు నియోజవర్గంలో 429 మందికి 4.20కోట్ల రూపాయలు, ధర్మవరం నియోజకవర్గంలో 166 మందికి 1.30కోట్లు పంపిణీ చేశామన్నారు. ఎల్ఓసీ ద్వారా 8మందికి 31లక్షలు రూపాయలు మంజూరు చేసినట్టు చెప్పారు. చంద్రన్న ప్రమాద బీమా ద్వారా 11మందికి 52లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో నియోజకవర్గానికి కనీసం కోటి రూపాయలు కూడా సీఎంఆర్ఎఫ్ ఇవ్వలేదన్నారు. ఇది స్వయంగా వారి పార్టీ నాయకులే చెబుతున్నారన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఆరోగ్యం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు డబ్బు గురించి చూడటం లేదన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ సాయం అందేలా చూస్తున్నారన్నారు. మరోవైపు సభ్యత్వ నమోదు చేసుకున్న టీడీపీ కార్యకర్తల కుటుంబాల వారికి అనుకోని ప్రమాదం ఏదైనా జరిగిదే 5లక్షల రూపాయల సాయం అందుతోందన్నారు. నియోజకవర్గంలో గత 16నెలలుగా ఇలాంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే.. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డితో పాటు వైసీపీ నాయకులు ఇష్టమొచ్చినట్టు విమర్శలు చేస్తున్నారన్నారు. మహిళ అని కూడా చూడకుండా మాట్లాడుతుంటే.. మనం మౌనంగా ఉండటం సరికాదన్నారు. వైసీపీ నాయకులు చెప్పే ప్రతిమాటకు ధీటైన సమాధానం ఇవ్వాలన్నారు. 900ఎకరాలు కబ్జా అంటూ ప్రకాష్ రెడ్డి ఆరోపణలు చేస్తున్నారని.. దీనికి ఒక్క ఆధారమైన చూపించగలరా అని సవాల్ విసిరారు. ఇలాంటి అనేక అసత్యాలు తనతో పాటు శ్రీరామ్ పై ప్రచారం చేస్తున్నారన్నారు. దీనిపై ప్రతి టీడీపీ నాయకుడు, కార్యకర్త స్పందించాలన్నారు. పరిటాల కుటుంబం ఒకరికి ఇచ్చేదే కానీ.. తీసుకునేది కాదన్న వాస్తవాన్ని చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. నోరు ఉంది కదా.. ఏది మాట్లాడినా చెల్లుతుందనుకుంటే.. దానికి తగిన మూల్యం కూడా చెల్లించుకోక తప్పదని ఎమ్మెల్యే సునీత వార్నింగ్ ఇచ్చారు. 900ఎకరాలు కాదు.. కనీసం 9అడుగులు తాము ఆక్రమించినట్టు చూపించు అని సవాల్ విసిరారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని నీలాగా నీ సోదరుల్లాగా అక్రమంగా, దౌర్జన్యంగా సంపాదించుకునే తీరు మాదికాదన్నారు. ఐదేళ్ల పాటు దోపిడీ చేసిన డబ్బుతో హైదరాబాద్, బెంగళూరులో ఆస్తులు పోగేసి.. మళ్లీ ఇక్కడికొచ్చి ఇళ్లు లేదంటూ పేద అరుపులు అరుస్తున్నారని విమర్శలు చేశారు. అంతా నీలాగా అక్రమంగా సంపాదిస్తారనుకోవద్దంటూ ప్రకాష్ రెడ్డికి హితవు పలికారు.

## నన్నూరు బంగ్లా ఏరియాలో రేషన్ షాప్ ఏర్పాటు చేయాలి



**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 19, (రిపబ్లిక్ న్యూస్)** రేషన్ బియ్యం కోసం నన్నూరు పాతగ్రామంలోకివెళ్ల,తెచ్చుకోవాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రజలుతక్షణమే బంగ్లా ఏరియాలో రేషన్ షాపు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలి ,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న డిమాండ్ ఆదివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నన్నూరు శాఖ కార్యదర్శి ఎస్ మధుసూదన్ అధ్యక్షతన బంగ్లా ఏరియాలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న మండల కమిటీ సభ్యుడు టీ మల్లేష్ పార్టీ సభ్యులు ఆర్ మహేష్ మాసుం భాష స్వాములు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు ఈ సందర్భంగా మండల కార్యదర్శి బి నాగన్న మాట్లాడుతూ నన్నూరు గ్రామంలో నాలుగు రేషన్ షాప్ లు ఉన్నాయని అవన్నీ కూడా నన్నూరు పాత గ్రామంలోనే ఉన్నాయని 5 వేల జనాభాకు పైగా ఉన్న బంగ్లా ఏరియా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రేషన్ బియ్యం తెచ్చుకోవాలంటే దాదాపు రెండు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి తెచ్చుకోవాలని అన్నారు కనుక తక్షణమే పౌరసరఫరాల శాఖ అధికారులు స్పందించి బంగ్లా ఏరియాలో ఒక రేషన్ షాప్ ను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు

# కానిస్టేబుల్ నుంచి ఉపాధ్యాయురాలిగా జ్యోతి

**: సీఐ సుబ్రమణ్యం**





**నందికొట్కూరు, అక్టోబర్ 19, (రిపబ్లిక్ న్యూస్) :** పోలీస్ కానిస్టేబుల్ గా పని చేస్తూ శాంతిభద్రతల పరిరక్షణ లో తన వంతుగా ప్రజలకు సేవలందిస్తూ నేడు విద్యార్థులకు చదువుచెప్పే ఉపాధ్యాయురాలిగా జ్యోతి ఉద్యోగం సాధించడం అభినందనీయమని నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రమణ్యం పేర్కొన్నారు. మండల పరిధిలోని బ్రాహ్మణ కొట్కూరు లో ఎస్ ఐ పూజారి తిరుపాలు ఆధ్వర్యంలో స్టేషన్ లో పనిచేస్తున్న జ్యోతి డి ఎస్ సి ఫలితాల్లో ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సాధించింది. ఆమెకు ఎస్ ఐ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రూరల్ సీఐ సుబ్రమణ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సాధించిన జ్యోతిని తోటి పోలీస్ సిబ్బంది శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో మిడుతూరు ఎస్సై ఓబులేసు, హెడ్ కానిస్టేబుల్ రామయ్య, కానిస్టేబుళ్లు శ్రీనివాసులు, వెంకట రమణ, నరసింహులు,ఏ ఎస్ ఐ మేరీ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## భారత రత్న మరియు రాజ్యంగా నిర్మాత అంబేద్కర్ విగ్రహ స్థాపనకు భూమి పూజ





**చౌడేపల్లి అక్టోబర్ 19 రిపబ్లిక్ న్యూస్**
మండలంలోని పంచాయతీ కేంద్రం లద్దిగంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాబ్ అంబేద్కర్ విగ్రహ స్థాపనకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఇంకా చిత్తూరు మాజీ ఎంపీ ఏం రెడ్డప్ప ఐఎఫ్ఎస్సి రిటైర్డ్ అధికారిని గౌతమి హాజరై అంబేద్కర్ ఆశయాలైన కుల రహిత సమ సమాజ స్థాపనకు అందరూ కృషి చేయాలని కోరారు. గ్రామంలో దళిత బహుజనులు ముందుకు వచ్చి అంబేద్కర్ విగ్రహ స్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు రెడ్డప్ప, మునుస్వామి, చంద్రబాబు, లాజర్ ,సర్పంచ్ కృష్ణారెడ్డి, సుదర్శన్, రమేష్ ,గుండ్లూరు కృష్ణమూర్తి ,శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు మహిళ అధ్యక్షురాలను పరామర్శించిన వైకుంఠం



**అనంతపురం రామ్ నగర్,**
**అక్టోబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):** వారం రోజులు క్రితం రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి నగర తెలుగు మహిళ అధ్యక్షురాలు విజయశ్రీ రెడ్డికి కాలు విరిగిన విషయం తెలిసినదే. ఈ సమాచారం తెలుసుకున్న టిడిపి అర్బన్ మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఇంటికి వెళ్లి ఆమెను పరామర్శించారు. వివరాల్లోకి వెళితే... టిడిపి పార్టీ నగర తెలుగు మహిళ అధ్యక్షురాలు విజయశ్రీ రెడ్డికి రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి కాలువిరిగింది. దీంతో ఆమెను మెరుగైన వైద్యం కోసం ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు ఆమెకు మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. చికిత్స అనంతరం ఆమెను మూడు నెలలు బెడ్ రెస్ట్ తీసుకోవాలని వైద్యులు సూచించడంతో వారం రోజుల క్రితం ఆమె ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యి ఇంటికొచ్చింది. బెడ్ రెస్ట్ లో ఉన్న ఆమెను ఆదివారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అధైర్య పడద్దంటూ అండగా ఉంటామని మహిళా అధ్యక్షురాలకు వైకుంఠం ప్రభాకర్ చౌదరి హామీ ఇచ్చారు.

## ఈ నెల 24 న యాదవుల రాజకీయ శిక్షణ తరగతులు

### ఉమ్మడి జిల్లా కన్వీనర్ కొమురయ్య యాదవ్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్19(రిపబ్లిక్ న్యూస్)**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శాంతినగర్ నందు యాదవ చారిటబుల్ ట్రస్ట్ కేంద్ర కార్యాలయంలో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా యాదవ సంఘాల కన్వీనర్ సౌగాని కొమురయ్య యాదవ్ విచ్చేసి ఇట్టి విషయాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తేది 24.10.2025 శుక్రవారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఫామ్ అరవింద, గ్రామం. ఖాదర్ గూడ, మం. మానకొండూర్ నందు యాదవులకు రాజకీయ శిక్షణ శిబిరం ఏర్పాటు చేస్తున్నామని రాజకీయ అవగాహన కల్గిన ప్రతి యాదవుడువినియోగించుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం పెద్దపల్లి జిల్లా యాదవ నాయకులు ఆయనకు గణ సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో మారం తిరుపతి యాదవ్, సంధనవేణి రాజేందర్ యాదవ్, తమ్మడబోయిన ఓదెలు యాదవ్, చిలారపు పర్వతాలు యాదవ్, నాగారపు సత్యనారాయణ యాదవ్, బబ్బూర్ కుమార్ యాదవ్, మేకల రాజేందర్ యాదవ్, గొడుగు రాజకుమార్ యాదవ్, పోసాని శ్రీనివాస్ యాదవ్, అట్ల సాగర్ యాదవ్, రాజం మహంత కృష్ణ యాదవ్, బత్తిని లక్ష్మణ్ యాదవ్, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, వేల్పుల నాగరాజు యాదవ్, ఆవుల ఎల్లయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ మునిసిపల్టీ దళిత3 వార్డులో అభివృద్ధి ఎక్కడ ?

### - కాంగ్రెస్‌పై దావ వసంత సురేష్ ఆరోపణ

**రాయికల్ పట్టణం, అక్టోబర్ 19, ( రిపబ్లిక్ న్యూస్)**



ప్రజా పాలనలో అభివృద్ధికి నోచుకోని దళిత వార్డులను తక్షణమే అభివృద్ధి చేయాలని జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ డిమాండ్ చేశారు జగిత్యాల్ జిల్లా రాయికల్ పట్టణం 3వ వార్డులో పార్టీ నాయకులతో కలిసి పర్యటించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 22 నెలలు గడిచినా దళిత వార్డుల్లో ఒక్క రూపాయి విలువైన అభివృద్ధి పనులు కూడా జరగలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారుకెసిఆర్ హయాంలో మంజూరైన నిధులతోనే ప్రస్తుతం జరుగుతున్న పనులు పూర్తవుతున్నాయని తెలిపారుప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా ప్రజల పక్షంలో ఉంటే, దళిత వార్డుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలి అని అన్నారు.దళితుల జీవన స్థాయిని మెరుగుపరచడానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, పక్షపాతం లేకుండా సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో రాయికల్ మాజీ మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ మారంపెల్లి రాణి రాయికల్ కోఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్ మాజీ కౌన్సిలర్లు మారంపల్లి సాయికుమార్ బి ఆర్ స్ నాయకులు శ్రీరాముల సత్యనారాయణ వినోద్,రాంప్రసాద్,రవితేజ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దీపావళి పండుగ శుభాకాంక్షలు

**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 201 ప్రజా రిపబ్లిక్ న్యూస్**



ఈ పవిత్రమైన పండుగ సందర్భంగా, ప్రతి ఇంట్లో జ్ఞానం, సంతోషం, శ్రేయస్సు అనే వెలుగులు నిండాలని ఆయన ఆకాంక్షించారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆయన లక్ష్మీ దేవిని ప్రార్థించారు.ఈ పండుగ రాష్ట్ర ప్రజలందరికీ నూతన ఉత్తేజాన్ని, ఉల్లాసాన్ని అందించాలని మంత్రి పేర్కొన్నారు.పండుగ సందర్భంగా ప్రజలు బాణసంచా విషయంలో జాగ్రత్తలు తీసుకుని, సురక్షితంగా దీపావళిని జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.పిల్లల విషయంలో తల్లిదండ్రులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, బాంబులు కాల్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు.పసి పిల్లలను టపాసులకు దూరంగా ఉంచాలని సూచించారు.దీపావళి నేపథ్యంలో అన్ని హాస్పిటళ్లలో డాక్టర్లు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు.ముఖ్యంగా సరోజిని దేవి ఐ హాస్పిటల్, ఇతర హాస్పిటళ్లలోని కంటి చికిత్స విభాగాల్లో డాక్టర్లు, సిబ్బంది 24 గంటలు అందుబాటులోని ఉండాలన్నారు.లి దురదృష్టవశాత్తూ ఎవరైనా కంటి గాయాలు, కాలిన గాయాలతో వస్తే, వారికి తక్షణమే చికిత్స అందించాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. అవసరమైన మెడిసిన్, ఎక్విప్‌మెంట్ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

## ఎమ్మెల్యే బివి కి జీవితాంతం రుణపడి ఉంటాం...

### -120 మంది బాధితులకు ఒక కోటి 12 లక్షల విలువైన చెక్కులు పంపిణీ..

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 19,(రిపబ్లిక్ న్యూస్)**



ఎమ్మిగనూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధితులు వివిధ ఆరోగ్య సమస్యలతో వైద్య ఖర్చులకు డబ్బులు సరిపోక అప్పులు చేసుకుని ఆర్థికంగా చితికిపోయినా ఎమ్మిగనూరు మండలానికి చెందిన కొంతమంది గ్రామ ప్రజలు ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా పేద ప్రజలకు కుటుంబమే ప్రభుత్వం తరపున వాటిని ప్రత్యేకంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వారిని ఒప్పించి13 మంది బాధితులకు రూ. 6.57 లక్షలు విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని 122 మంది బాధితులు రూ.1.12 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేశామని ఇలా ఆర్థికంగా కష్టాల్లో ఉన్న ప్రజలు ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే బివి జగనేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కేటీ వెంకటేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు సొగనూరు జగదీష్, ఉప్పర అంపయ్య,పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు..

# కుప్పం రక్షణ అనాధ ఆశ్రమ ఫౌండేషన్

**కుప్పం రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 19**





రక్షణ అనాధ ఆశ్రమం” ఈ ఫౌండేషన్ కు అడ్వకేట్ హరిత ముఖ్యఅతిథిగా ఉన్నారు ఎంతోమంది తమ కుటుంబాలను కోల్పోయి అనాథలుగా మిగిలి ఉన్న వృద్ధులను అడ్వకేట్ హరిత చేరదీసి ఆ వృద్ధుల అవసరాలను తీరుస్తున్న గొప్ప మనసున్న మంచి మనిషి హరిత ఇప్పుడున్న ప్రస్తుత కాలంలో బంధాలు బంధుత్వాలు ప్రేమ ఆప్యాయతలు లేక వాళ్ళ జీవితం వాళ్ళే చూసుకుంటున్నారు ఇలాంటి సమయంలో అడ్వకేట్ హరిత ముందుకు వచ్చి ఎటు దిక్కుతోచని పరిస్థితులలో ఉన్నటువంటి వృద్ధులను ఒక ఆశ్రమం ఏర్పాటు చేసి ఆశ్రమంలో అనాథలుగా ఉన్న వృద్ధులను తమ తల్లిదండ్రులుగా భావించి వారికి ఆశ్రమం ఇచ్చింది తమ కుటుంబం గురించి కాక ఇతరుల గురించి కూడా ఆలోచించి అనాధ వృద్ధులకు ఆశ్రమం కల్పించిన గొప్ప మనసున్న వ్యక్తి అడ్వకేట్ హరిత ఇది ఎలా ఉండగా టీ సదుమూరుగ్రామ నివాసి ఆయన అన్నప్ప గారి తండ్రి గారి మొదటి వర్ధంతి సందర్భంగా అన్నప్ప తండ్రి పేరుతో ఓ సూరప్ప కుప్పం రక్షణ అనాధ ఆశ్రమం ఫౌండేషన్ లో ఉన్న వృద్ధులకు చీరలు మరియు పండ్లు పెంచడం జరిగినది మరియు రక్షణ అనాధ ఆశ్రమం స్థాపికురాలైనా అడ్వకేట్ హరిత ఇలాంటి వాళ్లు ఆశ్రమాలలో గుర్తించి వృద్ధులకు సేవలు అందించాలని మా ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు చీరలు పంపిణీ చేసిన వారికి కృతజ్ఞతలు చెల్లించుకుని మా ఆశ్రమంలో ఇలాంటి మనసున్న మారాజులు మరెందరో కూడా వచ్చి ఆదుకోవాలంటూ అడ్వకేట్ హరిత హర్షం వ్యక్తపరిచారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడ్వకేట్ హరిత లీలావతి ఉన్నామల్లె మరియు రక్షణ అనాధాశ్రమం యొక్క నెంబర్స్ పాల్గొనడం జరిగినది

# కడివేళ్ల ఎస్సి స్మశాన స్థలం ఆక్రమణ

### - కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవ సహాయం

**ఎమ్మిగనూరు, అక్టోబర్, 19,(రిపబ్లిక్ న్యూస్):**





మండలం, కడివేళ్ళగ్రామంలోని దళితుల స్మశాన స్థలాలు ఆక్రమణ చేసినటువంటి వారి దగ్గర నుండి అధికారులు తక్షణమే చొరవ తీసుకొని దళితులకు స్మశాన వాటిక కల్పించి దానికి రస్త మార్గము ఏర్పాటు చేయాలని,కేవీపీఏస్ జిల్లా అధ్యక్షులు ఎస్ దేవసహాయం, కాటికాపర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కలుగొట్ల రాజా రమేష్ ,చర్మ కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి సుమాల అంతోని, కేవీపీఏస్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్ తిమ్మన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కడివెళ్ళ గ్రామంలో అనేక తరాల నుండి దళితులకు కేటాయించినటువంటి స్మశాన వాటిక స్థలానికి రస్తా మార్గము ఏర్పాటు చేయాలని అదే గ్రామంలోని అగ్రవర్ణాల అయినటువంటి బీసీ కులస్తులకు వారి కేటాయించిన ఇంటి స్థలాలను మించి దళితుల స్మశానవాటికను కూడా ఆక్రమణ చేసుకోవడం సరైన పద్ధతి కాదని వారు అన్నారు రాష్ట్రంలోనే దళితులు పట్ల కుల వృక్ష,అంటరానితనం , నేటికీ జరుగుతూనే ఉన్నాయని వారు అన్నారు ఇవన్నీ ప్రభుత్వాలు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తూ గ్రామాలలో ఘర్షణలు జరిగే విధంగా చూసి పైశాచికం పొందుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు గ్రామాలలో దళితులకు కనీసం రెండు ఎకరాల స్మశాన వాటికలు కల్పించి , వాటికి పోవడానికి దారి చూపించే ఏర్పాటు చేయాలని అలాగే స్మశానవాటికలు కబ్జాలకు గురికాకుండా కంచ ఏర్పాటు చేయాలని అక్కడ కనీసం వసతి నీటి సౌకర్యం బోర్లు వేసే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని వారు అన్నారు , తక్షణమే ప్రభుత్వ అధికారులు కడివెళ్ళ గ్రామాన్ని సందర్శించి అక్కడ కబ్జాకు గురైనటువంటి స్మశాన వాటికకు దారి ఏర్పాటు చేయాలని, ఆ గ్రామంలో ఉన్నటువంటి దళితులు ,బిసి ,అనగారినటువంటి కులాలు అందరికీ కూడా ప్రభుత్వం గొడవలు జరగకుండా శాంతియుతంగా పరిష్కారం చేసే విధంగా ప్రభుత్వం ప్రభుత్వ అధికారులుచొరవ తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు సోగనూర్ రాముడు, గుడేకల్ ఆనందు, కలగొట్ల రంగన్న, కందనాతి రాజేష్ , సతీష్ , కడివెళ్ళ గ్రామ నాయకులు,చంద్ర , ప్రసాద్ , రాజశేఖరు , లాజర్, యోహాన్ మనోహర్ , పరమేష్, , పెద్ద బోడన్న, ఏలియా, బబ్లు, ఏసేపు , ప్రవీను తదితరులు పాల్గొన్నారు.

## సీఎం. ఆర్. ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 20ప్రజా రిపబ్లిక్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంమానూర్ మండల పరిధిలోని తున్నూర్ గ్రామ నివాసి పంతుల అంజయ్య 53000 చెక్కు రూపాయలను ఎమ్మెల్యే గారి స్వగృహం లో లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు బ్రహ్మానందరెడ్డి మాజీ సర్పంచ్, విష్ణువర్ధన్ రెడ్డి,శంకర్ ముదిరాజ్,పంతులు ప్రభు,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ‘అన్నం తింటున్న రైతులతో మాజీ మంత్రి హరీశ్ రావు ముచ్చట్లు’



**సంగారెడ్డిజిల్లా అక్టోబర్ 19ప్రజా రిపబ్లిక్ న్యూస్**

సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు గంగపూర్ వెళుతూ, పొలాల వద్ద సద్ది బువ్వ తింటున్న మొక్కజొన్న రైతులతో ఆత్మీయంగా ముచ్చటించారు. యూరియా కోసం రేవంత్ రెడ్డి రైతులను తిప్పలు పెట్టారని విమర్శించారు. అయితే, సన్న బియ్యంతో అన్నం ముద్దగా అవుతోందని, తినడానికి మంచిగా ఉండటం లేదని రైతులు ఆయనకు తమ ఇబ్బందిని వివరించారు. కాంగ్రెస్ పాలనలో అందరూ ఆగం అవుతున్నారని హరీశ్ రావు వ్యాఖ్యానించారు.

## ఎంపీపీ కుసుమకుమారి పార్థివ దేహానికి నివాళులర్పించిన నాయకులు, ప్రజలు





**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్)**రామసముద్రం ఎంపీపీ కుసుమకుమారి మృతి పార్టీకి తీరనిలోటు.... కుసుమకుమారి పార్థివ దేహానికి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్యే దేశయ్ తిప్పారెడ్డి....మదనపల్లె నియోజకవర్గం రామసముద్రం మండల పరిషత్ అధ్యక్షురాలు కుసుమకుమారి ఆకస్మిక మృతి పార్టీకి తీరని లోటు అని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం రాత్రి బెంగుళూరులో చికిత్స పొందుతూ మృతి చెందిన కుసుమకుమారి పార్థివ దేహాన్ని రామసముద్రం లోని స్వగృహానికి కుటుంబ సభ్యులు తరలించారు. మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ కుసుమకుమారి పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.నిస్సార్ అహమ్మద్ తోపాటు పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు, సమన్వయకర్తలు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా లో కాల్చకుండానే పేలుతున్న పటాకుల ధరలు !

**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 19ప్రజా రిపబ్లిక్ న్యూస్**



ఉమ్మడి మెదక్ జిల్లాలో దీపావళి పటాకుల ధరలు సామాన్యులకు భారంగా మారాయి. %GST%, కెమికల్స్ ధరలు తగ్గినా, టపాకుల ధరలు మాత్రం తగ్గలేదు. గతంతో పోలిస్తే కాకర పుల్లల ధరలు కూడా భారీగా పెరిగాయి. ఒక్కో కుల్ల ప్యాకెట్ ధర రూ.30 నుంచి రూ.100 వరకు పలుకుతోంది. చిచ్చుబుడ్లు, లక్ష్మి, సుత్తి బాంబులు వంటి ఇతర టపాకాయల ధరలు కూడా అధికంగానే ఉన్నాయి.

## సంగారెడ్డి జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య దీపావళి శుభాకాంక్షలు

**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 19ప్రజా రిపబ్లిక్ న్యూస్**



సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దీపాల వెలుగులు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని ఆమె ఆకాంక్షించారు. ప్రజలందరూ పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలని, అయితే టపాసులు కాల్చేటప్పుడు ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు జరగకుండా ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.

# గుండెపోటుతో టీడీపీ ఎస్టీ సెల్ గుజ్జల వెంకటేష్ మృతి



**అనంతపురం ఆత్మకూరు, అక్టోబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):**మండల పరదిలోని వై కొత్తపల్లికి గ్రామానికి చెందిన టీడీపీ ఎస్టీ సెల్ జిల్లా నాయకుడు గుజ్జల వెంకటేష్ శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆదివారం మృతుడి నివాసం వద్ద ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ,యువనేత పరిటాల శ్రీరామ్, మండల నాయకులతో కలసి వెంకటేష్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆర్థిక సాయం రూ.50 వేలు బాధిత కుటుంబానికి అందజేశారు.అధైర్య పడొద్దు అండగా ఉంటామని బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు.

**అనారోగ్యంతో రామచంద్ర మృతి**

పంపనూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పద్మావతి భర్త రామచంద్ర (49) అనారోగ్యంతో మరణించాడు. ఆదివారం గ్రామంలోని వారి నివాసానికి పరిటాల శ్రీరామ్, మండల నాయకులతో కలసి వెళ్లి మాజీ సర్పంచ్ పద్మావతి కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆర్థిక సాయం రూ. 20 వేలు బాధ్యత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వృద్ధ, విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ డైరెక్టర్ నారాయణస్వామి, మాజీ సర్పంచ్ బాల నాయక్, రాజా రమేష్, కురుబ ఓబుళపతి, హిందూపురం పార్లమెంట్ ప్రతినిధి శశాంక్ చౌదరి, మండల టిడిపి కన్వీనర్ బోయగంతి శ్రీనివాసులు, ఓబుళపతి, మండల టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

## నిర్లక్ష్యపు నీడలో రెవెన్యూ అధికారులు

**పట్టపగలే తుంగభద్ర నదిను తోడేస్తున్న ఇసుక అక్రమ రవాణా దారులు**

**ఒక ఇసుక ట్రిప్పుకు మూడు వేల రూపాయలు -మౌనం వహిస్తున్న త్రీ మెన్ కమిటీ యంత్రాంగం**






**ఎమ్మిగనూరు, అక్టోబర్, 19,(రిపబ్లిక్ న్యూస్):**
మంత్రాలయం మండల కేంద్రంలో తుంగభద్ర నది నుండి ఇసుక అక్రమ రవాణా కొనసాగుతోంది. అరికట్టాల్సిన రెవెన్యూ , మైనింగ్ అధికారులు చేతులెత్తేశారు.
మామూళ్ల మత్తులో అధికారులు ఉండటంతో ఇసుక అక్రమాలకు అంతులేకుండా పోతోందని ప్రజలు చర్చించుకుంటున్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోతాయాని ఒక పక్క పర్యావరణ పరిరక్షకులు ఆందోళన చెందుతున్న ఇవేమీ పట్టనట్లు ఇసుక అక్రమ రవాణా దారులు వ్యవహరిస్తున్నారు. ఇటీవల గత నాలుగు రోజుల క్రితం మంత్రాలయం తహసీల్దార్ ఇసుక అక్రమ 5రవాణా చేస్తున్న 10 ట్రాక్టర్లను పట్టుకుని ఐదు ట్రాక్టర్లకు వదిలేశారు. ఒక్క ట్రాక్టర్ కు ఐదు వేలు జరిమానా విధించి, తుంగభద్ర నదిలోకి ట్రాక్టర్లు వెళ్లకుండా గుంతలు తవ్వించింది. అయిన ఇసుక అక్రమదారులు మళ్లీ నదిలో ఇసుకున తోడేస్తూ రోజుకు వేల రూపాయలు ఆర్జిస్తున్నారు.ఏది ఏమైనా ఇసుక అక్రమ రవాణాన్ని అరికట్టాల్సిన పోలీసులు,రెవెన్యూ మైనింగ్ అధికారులు మౌనం వహించడం వెనుక ఆంతర్యమేమిటో వారికే తెలియాలి.

## జిల్లా ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు

**ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**





**అనంతపురం ప్రతినిధి, అక్టోబర్ 19,(రిపబ్లిక్ న్యూస్):** ప్రజలందరికీ రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో దీపావళి పండుగను జరుపుకోవాలన్నారు. “చెడు మీద మంచి”, “దుష్టశక్తుల మీద దైవ శక్తి” సాధించిన విజయానికి ప్రతీకగా ఈ “దీపావళి పర్వదినం” జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకైన దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ విజయంవైపు అడుగులు వేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ పర్వదినం జిల్లా ప్రజలందరికీ సుఖ సంతోషాలు, సౌభాగ్యాలు, సిరి సంపదలు తీసుకురావాలని, అందరి జీవితాల్లో ఆనందాలు వెల్లి విరియాలన్నారు. పండుగ సందర్భంగా టపాసులు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# దీపావళి పండుగ మీ జీవితాల్లో వెలుగులు నింపాలి

**ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తూ పండుగను జరుపుకోండి**

**నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి దీపావళి శుభాకాంక్షలు**

**టపాసులు కాల్చేటప్పుడు పిల్లల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచన**



**అనంతపురం రామ్ నగర్, అక్టోబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):**
ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరూ జీవితాల్లో వెలుగులు నింపాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, సురక్షితంగా దీపావళి పండుగను జరుపుకోవాలన్నారు. మీ జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని, వెలుగు పండుగ అందరికీ సుఖశాంతులను తీసుకురావాలని కోరుకున్నారు. నరకాసుర వధ తర్వాత ఇంటింటా దీపాలు వెలిగించుకుని సంతోషంగా జరుపుకునే వెలుగుల పండుగ ఇది అన్నారు. ఆ లక్ష్మీదేవి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఒక దీపాన్ని వెలిగించడం ద్వారా మన చుట్టూ ఉన్న చీకట్లను పారద్రోలినట్లుగా..గత ఐదేళ్లలో ఏర్పడిన చీకట్లు.. కూటమి ప్రభుత్వం రాకతో పోయాయన్నారు. వాతావరణ కాలుష్యం, శబ్ద కాలుష్యం తక్కువగా ఉత్పత్తి చేసే టపాసులు మాత్రమే కాల్చి, నూనే దీపాలు వెలిగించి పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలన్నారు. అగ్నిమాపక శాఖ సూచించిన నిబంధనలను పాటించి, జాగ్రత్తలు తీసుకుంటూ దీపావళి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సురక్షితంగా జరుపుకోవాలని ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

# ప్రతి ఇంటా ఆనందాల కాంతులు వెలగాలి

**ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన అనంత**



**అనంతపురం క్లాక్ టవర్, అక్టోబర్ 19,(రిపబ్లిక్ న్యూస్):**
దీపావళి పండుగతో ప్రతి ఇంటా ఆనందాల కాంతులు వెలగాలని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఆకాంక్షించారు. ‘సర్వేజన సుఖినో భవంతు’ అంటూ జిల్లా ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. చీకటిని వెలుగు తరిమికొట్టడాన్ని..చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా మనమంతా దీపావళి పండుగు జరుపుకుంటామని పేర్కొన్నారు. ప్రజలు గ్రీన్ టపాసులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఆరోగ్య రీత్యా అందరూ జాగ్రత్తలు పాటించాలని.. శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారు బాణాసంచకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. పిల్లలు టపాసులు కాల్చే సమయంలో పెద్దలు దగ్గరే ఉంటూ జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ దీపావళి పండుగకు ప్రజలందరి ఇళ్లలో అష్టలక్ష్ములు కొలువై సకల శుభాలు కలగాలని తెలిపారు.

# రేపు అల్పపీడనం

**2 రోజుల్లో వాయుగుండంగా బలోపేతం**

**రాష్ట్రానికి భారీ, అతిభారీ వర్షాలు: ఐఎండీ**

దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంపై ఆవరించిన ఉపరితల ఆవర్తనం స్థిరంగా కొనసాగుతోంది. దీని ప్రభావంతో మంగళవారం ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. ఆ తర్వాత 48 గంటల్లో అది పశ్చిమవాయవ్యంగా పయనిస్తూ వాయుగుండంగా బలపడనుందని, దక్షిణ కోస్తా, ఉత్తర తమిళనాడు మధ్య తీరం దాటనుందని వాతావరణ శాఖ(ఐఎండీ) తెలిపింది. అయితే, వాయుగుండం మరింత బలపడి తుఫాన్‌గా మారే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు పేర్కొన్నారు. రాష్ట్రంలోని కోస్తా జిల్లాలపై అధిక ప్రభావం ఉంటుందన్నారు. అల్పపీడనం తీరం దిశగా వచ్చే క్రమంలో వర్షాలు పెరగనున్నాయి. దీనికితోడు బంగాళాఖాతం నుంచి వీస్తున్న తూర్పుగాలుల ప్రభావంతో రాష్ట్రంలోని పలుచోట్ల ఆదివారం వర్షాలు కురిశాయి. నెల్లూరు సోమవారం నుంచి శుక్రవారం వరకు రాష్ట్రవ్యాప్తంగా అనేకచోట్ల వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. సోమ, మంగళవారాలు కొన్నిచోట్ల భారీ వర్షాలు, బుధ, గురు, శుక్రవారాలు శ్రీకాకుళం జిల్లా నుంచి తిరుపతి జిల్లా వరకు పలుచోట్ల భారీ, అక్కడక్కడ అతిభారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఇది వ్యవసాయ పంటలపై ప్రభావం చూపుతుందని, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. కాగా, సోమవారం బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో పలు చోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

# మహానందీశ్వర స్వామికి రెండు ఢమరుకం పరికరాలు వితరణ



**మహానంది, అక్టోబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):**
మహానందిలో కొలువైన శ్రీ కామేశ్వరీ దేవి సహిత శ్రీ మహానందీశ్వర స్వామి వారికి మహానంది మండలం గోపవరం గ్రామానికి చెందిన సబ్బసాని శివ కుమారి, కుటుంబ సభ్యులు రెండు ఎలక్ట్రికల్ ఢమరుకాలను విరాళంగా అందించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ మేరకు వారు ఆదివారం ఆలయానికి చేరుకుని ఆలయ వేద పండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని కి అందజేశారు. దాతలకు స్వామి, అమ్మవారి ప్రసాదాలు అందజేశారు.

# గోపవరంలో కార్టన్ సెర్చ్





**మహానంది, అక్టోబర్19,( రిపబ్లిక్ న్యూస్):** మహానంది మండలం గోపవరం గ్రామంలో పోలీసులు కార్డన్ సర్చ్ నిర్వహించారు.ఆదివారం తెల్లవారుజామున గ్రామంలోని పలు ఇళ్లలో ఆకస్మికంగా మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి సిబ్బంది తో తనిఖీలు చేపట్టడం జరిగింది.గత నాలుగు రోజుల క్రితం యువకుడిపై హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మెరకు గ్రామంలో తనిఖీలు చేపట్టినట్లు తెలిసింది. ఈ తనికీలలో మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. తనిఖీల సందర్భంగా ఎస్సై గ్రామస్తులకు కొన్ని సూచనలు చేయడంతో పాటు అల్లర్లకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు



**మహానంది, అక్టోబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):**
మహానంది మండలం బుక్కాపురంలోని పొదుపు లక్ష్మీ భవనం సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. పంట పొలాల నుంచి వస్తున్న ఓ బైక్‌ను తప్పించబోగా ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొన్నాయి. తమ్మడపల్లె గ్రామానికి చెందిన నాగేశ్వరరావు, మరొక బైకు మీద ఉన్న నాగేంద్ర గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# ఆత్మకూరు సబ్ డివిజన్ నందు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

### సరైన ధ్రువపత్రాలు లేని 12మోటర్ సైకిల్లు,20 లీటర్ల నాటు సారాయి,24 క్వార్టర్ బాటిల్లు స్వాధీనం

### శాంతిభద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నియంత్రించేందుకే ఈ ఆపరేషన్

### తక్షణ పోలీస్ సహాయం కొరకు 112 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయండి





**నంద్యాల క్రైం, అక్టోబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ, చట్టవ్యతిరేక కార్యకలాపాల నియంత్రణ, ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాల మేరకుఆదివారం ఆత్మకూరు డిఎస్పి రామంజినాయక్ సూచనలతో ఆత్మకూరు రూరల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి, వెలుగోడు సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ ఆధ్వర్యంలో అబ్దుల్లాపురం గ్రామం నందు నందికొట్కూర్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో షికారి పేట నందు నేటి తెల్లవారుజామున కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రౌడీ షీటర్లు, నేరచరిత్ర గలవారు, అనుమానితుల ఇళ్లలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలలో సరైన ధ్రువపత్రాలు లేని 12 మోటర్ సైకిల్లు సుమారు 20 లీటర్ల నాటు సారాయిని 24 క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. తనిఖీల అనంతరం ప్రజలతో సమావేశం నిర్వహించి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, రోడ్డు ప్రమాదాలు, సైబర్ క్రైమ్ నేరాలు, సీసీ కెమెరాల ప్రాధాన్యత,ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉన్న ఏదైనా తక్షణ పోలీసు సహాయం కావాలన్నా వెంటనే 112 నెంబర్ కు కాల్ చేసి పోలీసు వారి సహాయం పొందవచ్చునని తెలియజేశారు. నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ కొరకు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని ప్రజలు పోలీసులకు సహకారం అందించాలని ఇన్స్పెక్టర్లు విజ్ఞప్తి చేశారు.

## నేడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం తాత్కాలిక రద్దు

### జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్

**నంద్యాల క్రైం, అక్టోబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):** దీపావళి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు దినం కావడంతో నేడు నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జరగవలసిన" ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమము తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా పోలీసు కార్యాలయంలోని జిల్లా ఎస్పీ పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమమునకు రావొద్దని తెలిపారు. జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. వచ్చే సోమవారం(అక్టోబర్ 27 వ తేది ) నుండి జిల్లా పోలీసు కార్యాలయంలో " పోలీసు పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమం" యధావిధిగా కోనసాగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

## నందికొట్కూరు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

### -ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**నందికొట్కూరు అక్టోబర్ 19(రిపబ్లిక్ న్యూస్):** ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య గారు నందికొట్కూరు నియోజకవర్గం ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక గా జరుపుకుంటున్న దీపావళి పండుగ సందర్భంగా ప్రజల జీవితాల్లో చీకట్లు తొలగి,వెలుగులు నిండాలని, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో విరాజిల్లాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. పెద్దల సమక్షంలో పిల్లలు బాణాసంచాను కాల్చే విధంగా చూసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా సురక్షితమైన వాతావరణంలో దీపావళి పండుగను జరుపుకోవాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నాగలూటి గని కార్మికుల సమస్య ముఖ్యమంత్రి దృష్టికి. నాపరతి గనుల్లో రాయల్టీ ఆపాలి.

### మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.



**నందికొట్కూరు అక్టోబర్ 19(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని నాపరతి గనుల్లో ప్రభుత్వం వసూలు చేస్తున్న రాయల్టీనీ వెంటనే ఆపాలని, నాపరతి గనుల్లో పనిచేస్తున్న నిరుపేద గని కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలని, నాగలూటి గని కార్మికుల సమస్య రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దృష్టికి తీసుకొని పోదామని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు.ఆదివారం నాగలూటి గ్రామంలో దామగట్ల, బ్రాహ్మణ కొట్కూరు, మిడ్తూరు, పీరసరావుపేట, నాగలూటి తదితర గ్రామాల నాపరతి గని కార్మికుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది.ఈ సమావేశంకు ముఖ్య అతిథిగా పాల్గొన్న బైరెడ్డి రాజశేఖరరెడ్డి రెడ్డి మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని గని కార్మికుల నుంచి గనుల శాఖ రాయల్టీ వసూలు చేయడం అన్యాయమన్నారు. నాపరతి గనుల్లో పనిచేసే కార్మికులకు ప్రభుత్వమే ప్రత్యేక రాయితీ ఇచ్చి ఆదుకోవాల్చిందిపోయి, గని కార్మికుల నుంచే ప్రభుత్వం రాయల్టీ వసూలు చేయడం సరికాదన్నారు. వేలాది కుటుంబాలు తమ ఇల్లు, పొలాలు తాకట్టు పెట్టి వివిధ బ్యాంకులలో అప్పుచేసి ట్రాక్టర్లు కొని ఈ నాపతి గనులపై ఆధారపడ్డారనీ, రాయల్టీ కారణంగా నాగలుటి ప్రాంతంలో నాపరతి గనులు మూతపడితే నందికొట్కూరు నియోజకవర్గంలో వేలాది గని కార్మికుల కుటుంబాలు ట్రాక్టర్ల కోసం తెచ్చుకున్న అప్పు కట్టలేక, జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడాల్చి వస్తుందని, మీ కష్టం, నష్టం, మీకు జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి , రాష్ట్ర గనుల శాఖ, భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికీ తాను తీసుకెళ్లుతానని, మీకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటానని, ప్రభుత్వం ఆదుకోకుంటే అవసరమైతే న్యాయ స్థానం కడప తట్టుదామని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి నాగలూటి గని కార్మికులకు హామీ ఇచ్చారు.

## జిల్లాలో జిఎస్టీ 2.0 సంస్కరణలపై నెలరోజుల అవగాహన కార్యక్రమాల ముగింపు

### -డిప్యూటీ కమిషనర్ మురళీ మనోహార్




**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో జిఎస్టీ 2.0 (సూపర్ జిఎస్టీ %-% సూపర్ సేవింగ్స్) సంస్కరణలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు నెలరోజులపాటు చేపట్టిన కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయని వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ మరియు నోడల్ అధికారి మురళీ మనోహర్ తెలిపారు. ఆదివారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిఎస్టీ 2.0 (ఉత్సవ్) అవగాహన కార్యక్రమాల ముగింపు సమావేశం జరిగింది.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మురళీ మనోహర్ జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్ల బత్తుల కార్తీక్ మార్గదర్శకత్వంలో జిల్లాలోని అన్ని విభాగాల సహకారంతో జిఎస్టీ 2.0 (ఉత్సవ్) అవగాహన కార్యక్రమాలు ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసుకొని ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించామని తెలిపారు. జిఎస్టీ సంస్కరణలు వ్యాపారులు, వినియోగదారుల మధ్య సులభమైన పన్ను విధానం, పారదర్శకతను తీసుకురావడమే లక్ష్యమని ఆయన వివరించారు. గతంలో ఉన్న నాలుగు జిఎస్టీ స్లాబ్‌లు (5%, 12%, 18%, 28%) ను సంక్షిప్త పరచి రెండు స్లాబ్‌లుగా మార్చడం, కొన్ని వస్తువులపై పన్ను పూర్తిగా తొలగించడం వంటి కీలక మార్పులను ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించామని తెలిపారు. జిఎస్టీ 2.0 సంస్కరణల వల్ల చిన్న వ్యాపారులు, స్వయం ఉపాధి దారులు, వినియోగదారులకు లాభం కలుగుతోందని పేర్కొన్నారు. మొదటి వారం మెప్మా, గ్రామ సచివాలయ సిబ్బందితో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, రెండవ వారం వ్యవసాయ అనుబంధ శాఖలతో, మూడవ వారం మున్సిపల్, పంచాయతీ రాజ్, సాంఘిక సంక్షేమ శాఖల సిబ్బంది, నాలుగవ వారం టూరిజం, రవాణా, విద్యుత్ శాఖల సిబ్బంది, ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించామని తెలిపారు. స్థానిక వ్యాపార ప్రతినిధులతో చర్చలు జరిపి, సంస్కరణల ప్రభావంపై సవివరంగా వివరణ ఇచ్చామని తెలిపారు. జిల్లాలో జిఎస్టీ 2.0 పై ప్రజల్లో సానుకూల స్పందన లభించిందన్నారు. భవిష్యత్తులో ప్రజలకు మరింత సులభమైన సేవలు అందించేందుకు హెల్ప్‌లైన్, సలహా డెస్క్‌లు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల సమన్వయంతో ఈ అవగాహన కార్యక్రమాలు సమర్థవంతంగా పూర్తయ్యాయని చెప్పారు.మున్సిపల్ కమిషనర్ శేషన్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెప్టెంబర్ 22వ తేదీ నుండి అమలు చేస్తున్న కొత్త జిఎస్టీ విధానం వల్ల నిత్యావసర వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలపై పన్ను తగ్గింపుతో ప్రజలకు నేరుగా లాభాలు కలుగుతున్నాయని అన్నారు. ప్రజలలో పన్నుల అవగాహన పెరగడం వల్ల మార్కెట్‌లో పారదర్శకత, వినియోగదారుల విశ్వాసం పెరుగుతుందని చెప్పారు. అంతకుముందు డిఇఓ ఆధ్వర్యంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, జిఎస్టీ అంశంపై ప్రదర్శనలు జరిగాయి. విద్యార్థులు తమ ప్రతిభతో జిఎస్టీ మార్పులను సృజనాత్మకంగా ప్రతిబింబించి ఆహుతులను ఆకట్టుకున్నారు.

## మైనారిటీలు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి

### చంద్రబాబు నేతృత్వంలో ముస్లింల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణ -కంపానియన్ షిప్ సంస్థ సేవలు ప్రశంసనీయం

### రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ -దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఫరూక్

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):** సమాజంలోని ప్రతి ఒక్కరిని కలుపుకొని వెళ్లడం ద్వారా ముస్లిం మైనారిటీలు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. ఆదివారం విజయవాడ నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్ర%శీ%లో కంపానియన్ షిప్ సంస్థ ఆధ్వర్యంలో సి.సి.సి. అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా మంత్రి ఫరూక్, మాజీ ఎమ్మెల్సీ, టిడిపి పోలీట్ బ్యూరో సభ్యుడు టీడీ జనార్ధన్ తో పాటు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫరూఖ్ షిబ్లీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువుకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయపరంగా , అన్ని రంగాలలో ముస్లింలు ముందంజ వేయడానికి, వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి కార్యోన్ముఖులుగా ముందుకు సాగాలని మంత్రి ఫరూక్ అన్నారు. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ముస్లిం కుటుంబాల్లో ఆర్థిక పరిపుష్టి కోసం విరివిగా రుణ సదుపాయాలను అందించడం జరుగుతున్నదని అన్నారు. విద్యాపరంగా ఉన్నత కోర్సులకు, నిరుద్యోగులకు ఉద్యోగాల నోటిఫికేషన్ల విడుదల సమయంలో ప్రత్యేక శిక్షణ ఏర్పాట్లు, ఉర్దూ భాషాభివృద్ధికి క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. కంపానియన్ షిప్ సంస్థ ఆధ్వర్యంలో ముస్లిం




మైనార్టీల అభ్యున్నతి కోసం, సంక్షేమం కోసం ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల నిర్వాహకుల బృందాన్ని మంత్రి ఫరూక్ అభినందించారు. కంపానియన్ సంస్థ సేవలను ముస్లిం మైనారిటీలు ఎక్కువగా ఉండే రాయలసీమ ప్రాంతంలోని నంద్యాల, కర్నూలు, కడప ప్రాంతాలలో కూడా విస్తరింప చేయాలని మంత్రి సూచించారు.ముస్లింలు అన్ని రంగాలలో రాణించడానికి వీలు కలిగించే అన్ని కార్యక్రమాలకు రాజకీయాలకు అతీతంగా పూర్తి సహకారం అందిస్తామని మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు.ముస్లిం సామాజిక వర్గానికి విద్య, క్రీడలు, వ్యాయామం తదితర రంగాలలో నిస్వార్థంగా సేవలు అందిస్తున్న వారికి అవార్డులను, ప్రశంసా పత్రాలను మంత్రి ఫరూక్, మాజీ ఎమ్మెల్సీ టీడి జనార్ధన్, ఫరూక్ షిబ్లీ చేతుల మీదుగా కంపానియన్ షిప్ సంస్థ ప్రతినిధులు అందజేశారు. రాష్ట్రంలో ముస్లిం సమాజం తరపున సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిని గుర్తించి వారి ప్రతిభను జనాల్లోకి తీసుకొని వెళ్లేందుకు ఇలాంటి కార్యక్రమాలు రానున్న రోజుల్లో కూడా కంపానియన్ షిప్ సంస్థ నిర్వహిస్తుందని సి. సి. సి. అవార్డుల నిర్వాహకులు షబ్బీర్, సిరాజ్,మన్సూర్ పేర్కొన్నారు.

**రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు- మంత్రి ఫరూక్.**

నంద్యాల బ్యూరో, అక్టోబర్ 19,(రిపబ్లిక్ న్యూస్):దీపావళి పర్వదినాన్ని సంతోషంగా నిర్వహించుకోవాలని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు, పారిశ్రామిక ప్రగతి, అభివృద్ధి, సంక్షేమం, ఇలా అన్ని రంగాలు చీకట్లో మగ్గిపోయాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి పెట్టుబడుల వరద, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సంస్థలు ఏపీలో అడుగు పెట్టడం, రాష్ట్ర ప్రజలు, ఉద్యోగులందరిసంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో వెలుగులు విరజిమ్ముతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు చేయడం జరిగిందన్నారు. తాజాగా ఉద్యోగులకు డిఏ, పలు ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు ఊరట నిచ్చే ఎన్నో నిర్ణయాలను, పారిశ్రామిక ప్రగతికి ఆర్థిక ప్రోత్సాహకాలను దీపావళి ముందు రోజే కూటమి ప్రభుత్వం ప్రకటించడం, ప్రజలు, అభివృద్ధి, సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని స్పష్టం చేస్తున్నదని, ప్రతి ఒక్కరు దీపావళిని ఘనంగా నిర్వహించుకోవాలని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

## రాయలసీమ సాగునీటి సమితి ఆద్వర్యంలో అక్టోబర్ 24 న నంద్యాలలో బహిరంగసభ.

**రాయలసీమ సాగునీటి హక్కుల పరిరక్షణే ధ్యేయంగా బహిరంగసభ.**

**బహిరంగసభకు ఆంధ్ర ఉద్యమాల ఐక్యవేదిక నాయకులు వడ్డే, మహదేవ్ మరియు కోస్తా, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రజాసంఘాల నాయకులు.**

**సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చిన బొజ్జా దశరథరామిరెడ్డి.**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 19,(రిపబ్లిక్ న్యూస్):** రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో, ఆంధ్ర ఉద్యమాల ఐక్యవేదిక భాగస్వామ్యంతో అక్టోబర్ 24, 2025 న నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్‌లో ఉదయం 9:00 గంటలకు బహిరంగ సభ నిర్వహించబడుతోంది. ఈ సభకు ఐక్యవేదిక చైర్మన్ వడ్డే శోభనాద్రీశ్వరరావు, కన్వీనర్ మహాదేవ్, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంత ప్రజా సంఘాల నాయకులు పాల్గొననున్నారు.ఈ బహిరంగసభను ప్రజలు విజయవంతం చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం నంద్యాల సమితి కార్యాలయంలో కార్యవర్గ సభ్యులతో కలిసి బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ,శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కోసం రాయలసీమ రైతులు 60 వేల ఎకరాలు త్యాగం చేసినప్పటికీ, ప్రాజెక్టు రూపకల్పనలో రాయలసీమకు తీరని ద్రోహం జరిగిందని ఆయన గుర్తుచేశారు. ఈ అన్యాయాన్ని సరిదిద్దేందుకు నాలుగు దశాబ్దాల క్రితం %హా=దీజ%, హంద్రీనీవా, గాలేరు–నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులు ప్రారంభించబడ్డాయని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టులు బచావత్ ట్రిబ్యునల్ లేదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం అనుమతులు పొందినవని ఆయన వివరించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా సుమారు మూడు లక్షల ఎకరాలను భూసేకరణ ద్వారా రైతులు త్యాగం చేశారని, వాటి ద్వారా రాయలసీమలో 14 లక్షల ఎకరాలకు నీరు అందాల్సి ఉన్నప్పటికీ, ప్రస్తుతం కేవలం రెండు లక్షల ఎకరాలకు మాత్రమే కాలువల ద్వారా నీరు చేరుతోందని తెలిపారు. మరో రెండు లక్షల ఎకరాలకు రైతులు ఇంజన్ల సాయంతో నీరు తోడుకోవాల్సి వస్తోందనీ , మిగిలిన పది లక్షల ఎకరాల రైతులు నీటి చుక్క కోసం ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారనీ, నీటి కోసం రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు పాలకులకు అగుపించడం లేదా అని బొజ్జా ఆగ్రహం వ్యక్తం చేశారు.పెండింగ్‌లో ఉన్న 5 నుండి 10 శాతం పనులు పూర్తి చేస్తే, మొత్తం ఆయకట్టుకు నీరు అందే అవకాశం ఉందని వివరించారు. అయితే, ఈ పనులకు కేవలం 5,000 నుండి 10,000 కోట్ల రూపాయల నిధులు అవసరమయ్యే స్థితిలో ఆ నిధులను విడుదల చేయని పాలకులు 90 వేల కోట్ల రూపాయలతో గోదావరి బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం, నిప్పులవాగు, గాలేరు, కుందూనది విస్తరణ పేరుతో కొత్త భూసేకరణలు చేయడం తీవ్రమైన అన్యాయమని ఆయన విమర్శించారు."రాయలసీమ నీటి హక్కులను రక్షించేందుకు, రాయలసీమకు న్యాయం జరిగేలా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ బహిరంగ సభను నిర్వహిస్తున్నాము," అని బొజ్జా తెలిపారు.క్రింద పేర్కొన్న డిమాండ్ల సాధనకై అక్టోబర్ 24న నంద్యాలలో జరిగే బహిరంగ సభలో ప్రజలందరూ పాల్గొని ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని బొజ్జా దశరథరామిరెడ్డి పిలుపునిచ్చారు.

**డిమాండ్లు:**

–పెండింగ్‌లో ఉన్న అన్ని రాయలసీమ సాగునీటి ప్రాజెక్టు పనులు, పంటకాలువల నిర్మాణాలు తక్షణమే పూర్తి చేయాలి.
–శ్రీశైలం ప్రాజెక్టు విధివిధానాలను అమలు చేయాలి.
–శ్రీశైలం ప్రాజెక్టు నుంచి రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు బచావత్ ట్రిబ్యునల్ మరియు రాష్ట్ర విభజన చట్టం కల్పించిన హక్కులను అమలు పరచాలి.
–నిప్పులవాగు, గాలేరు%-%నగరి, కుందూనది విస్తరణ పనులను తక్షణమే ఆపాలి.
–రాజోలి, జోలదోరాశి తదితర రిజర్వాయర్ల నిర్మాణానికి సేకరించిన భూములకు తక్షణమే పరిహారం విడుదల చేయాలి.
–రాయలసీమ ఆయకట్టు స్థిరీకరణకు అవసరమైన రిజర్వాయర్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలి.

ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వై. యన్. రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, చెరుకూరి వెంకటేశ్వర నాయుడు, నాగప్ప గారి పెద్ద ఉశేని, బెక్కం చిన్న రామకృష్ణారెడ్డి, కొమ్మా శ్రీహరి, మహేశ్వర రెడ్డి, మహబూబ్ భాష, కృష్ణమోహన్ రెడ్డి, భాష్యం సుబ్బనరసయ్య, ఏరువ రామిరెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు, భాస్కర్ రెడ్డి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com